తెలుగు దినపత్రిక
ప్రభాత jayabheridaily.com
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
jayabherinews
09-07-2024
మంగళవారం
మల్కాజిగిరి
సంపుటి : 01 | సంచిక : 315 | పేజీలు : 8 | వెల : 4

జయభేరి దినపత్రిక జయభేరి చానల్లో నికార్సైన జర్నలిస్టులుగా నిలబడాలనుకుంటున్నారా..
ఆసక్తి కలిగిన యువతీ యువకులకు అవకాశం
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత
jayabherinews@gmail.com
jayabheridaily.com
+91 9391 544 889

## మోదీ పర్యటన తమకు చాలా ముఖ్యమైనది

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్



✍ జయభేరి, న్యూ ఢిల్లీ జూలై 8:

ప్రధాన మంత్రి మోదీ నేడు రష్యా పర్యటనకు వెళ్లనున్నారు. ఉక్రెయిన్‌పై మాస్కో యుద్ధం తర్వాత మోదీ ఆ దేశ పర్యటనకు వెళ్లడం ఇదే తొలిసారి. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఆహ్వానం మేరకు ఇవాళ, రేపు (8 ,9 తేదీల్లో) మోదీ రష్యాలో పర్యటించనున్నారు. అక్కడ 22వ భారత్ - రష్యా వార్షిక శిఖరాగ్ర సమావేశంలో పాల్గొంటారు. ఆ తర్వాత 10వ తేదీ ఆస్ట్రియాలో అధికారిక పర్యటన చేపట్టనున్నారు.కాగా, మోదీ పరట్యనకు ముందు రష్యా ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేసింది. మోదీ పూర్తి స్థాయి పర్యటన తమకు చాలా ముఖ్యమైనదని పేర్కొంది. ఈ పర్యటన పట్ల పాశ్చాత్య దేశాలు ఈర్ష్యతో వ్యాఖ్యానించింది. ఈ మేరకు ఆ దేశం ఒక ప్రకటన విడుదల చేసింది. ప్రధాని మోదీ, అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ శిఖరాగ్ర స్థాయి చర్చలు చేపడతారని వెల్లడించింది. కాగా, ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర తర్వాత మాస్కోను ప్రధాని మోదీ సందర్శించడం ఇదే తొలిసారి. అదేవిధంగా.. భారత ప్రధాని ఆస్ట్రియాకు వెళ్లడం 41 ఏళ్లలో ఇదే మొదటిసారి కావడం విశేషం.



...మిగతాది 2 లో

# సంక్షేమంపై వైఎస్ఆర్ ముద్ర

## రాహుల్ గాంధీని ప్రధాని చేయాలి... సీఎం రేవంత్ రెడ్డి

గాంధీభవన్ వైఎస్ జయంతి కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. వైఎస్ హయాంలో జరిగిన అభివృద్ధి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో కూడా ఉపయోగపడుతోంది. దేశంలో సంక్షేమం అంటే గుర్తు వచ్చే పేరు వైఎస్ఆర్. దేశంలోని అన్ని రాజకీయ పార్టీ లు, నాయకులు వైఎస్ చేసిన సంక్షేమాన్ని గుర్తు చేసుకొని అమలు చేస్తున్నారు. సంక్షేమంపై వైఎస్ఆర్ ముద్ర ఎంతో ఉంది. తెలంగాణలో ఇచ్చిన ఆరు గ్యారెంటీ లకు స్ఫూర్తి వైఎస్ఆర్ ఆనాడు అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలే. మూసీ ప్రక్షాళన, మెట్రో రైల్, గోదావరి కృష్ణా జలాలు, హైదరాబాద్ లో పెట్టుబడుల కు కూడా వైఎస్సే స్ఫూర్తి. వైఎస్ స్ఫూర్తి ని మా ప్రభుత్వం, పార్టీ కొనసాగుతుంది. 2009 లో రెండోసారి సీఎం అయ్యాక రాహుల్ గాంధీ ని ప్రధాని కావాలన్నదే లక్ష్యం అని వైఎస్ చెప్పిన మాటలు గుర్తున్నాయి.

# బెయిల్ కోసం కవిత కొత్తవాదన

» పిటిషన్‌లో ఆసక్తికర అంశాలు..!



✍ జయభేరి, ఢిల్లీ:

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను కష్టాలు వీడటంలేదు. అరెస్ట్ అయి నాలుగు నెలలు గడుస్తున్నా కవితకు ఈకేసులో బెయిల్ లభించలేదు. దీంతో బెయిల్ కోసం రకరకాల ప్రయత్నాలు చేస్తున్న ఎమ్మెల్సీ కవిత.. ప్రస్తుతం డిఫాల్ట్ బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేశారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కవితకు న్యాయస్థానం జ్యుడిషియల్ కస్టడీని పొడిగిస్తూ వస్తోంది. మరోవైపు బెయిల్ పిటిషన్లను తిరస్కరిస్తోంది. తాత్కాలిక బెయిల్ కోసం కవిత తరపు

...మిగతాది 2 లో



## కార్పొరేషన్లకు నూతన ఛైర్మన్ల నియామకం

✍ జయభేరి, హైదరాబాద్, జూలై 8:

పలు కార్పొరేషన్ల ఛైర్మన్ల నియామకంపై ప్రభుత్వం ఉత్తర్వులు వెలువరించింది. 35 మంది ఛైర్మన్లను నియమిస్తూ ప్రభుత్వం జివో విడుదల చేసింది. రెండో రోజుల్లో కార్పొరేషన్ ఛైర్మన్లు బాధ్యతలు చేపట్టనున్నారు. మార్చి 15నే జివోలను తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసింది. కానీ పార్లమెంట్ కోడ్ ఉన్న నేపథ్యంలో ఇవాళ తిరిగి విడుదల చేశారు. మహిళా సహకార

...మిగతాది 2 లో

## వైఎస్ఆర్‌కు ఘన నివాళి


### జగన్.. షర్మిలతో.. తల్లి విజయమ్మ..



✍ జయభేరి, ఇడుపులపాయ :

వైఎస్ఆర్ 75వ జయంతిని పురస్కరించుకుని వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఇడుపులపాయలో తన తండ్రికి నివాళులు అర్పించారు. ముందుగా వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలవేసిన తరువాత తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి సమాధి వద్దకు చేరుకున్నారు. వైఎస్ జగన్ కంటే ముందే వైఎస్ఆర్ ఘాట్ వద్దకు చేరకున్న తల్లి విజయమ్మను.. వైఎస్ జగన్ ఆలింగనం చేసుకున్నారు. అనంతరం ఇద్దరూ దివంగతనేత వైఎస్ఆర్ స్మారకంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళి అర్పించారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ జగన్ సతీమణి వైఎస్ భారతి, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తిరుపతి ఎంపీ గురుమూర్తి, మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ బాషాతోపాటు కడప జిల్లా నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా

...మిగతాది 2 లో



...మిగతాది 2 లో

## అభివృద్ధిపై ఫోకస్ పెడదాం

- తిట్లు ఆరోపణలు బంద్ చేద్దాం
- కేంద్ర రాష్ట్రాల సమన్వయంతోనే అభివృద్ధి సాధ్యం
- కేంద్రం పక్షాన సంపూర్ణ సహకారం అందించే బాధ్యత తీసుకుంటా...
- గ్రామాల అభివృద్ధితోనే రాష్ట్ర దేశాభివృద్ధి
- ఏ కుల సంఘమైనా ఆ కుల పేదలను ఆదుకుంటేనే ఆ సంఘాలకు మనుగడ
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్..!



## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

» సామాన్యులకు అండగా మంత్రి నారా లోకేష్ "ప్రజాదర్బార్"
» 13వ రోజు "ప్రజాదర్బార్" కు విన్నపాల వెల్లువ

✍ జయభేరి, అమరావతి:

ప్రజా సమస్యల పరిష్కారానికి నూతన ప్రభుత్వం కృషిచేస్తోంది. గత ఐదేళ్లు ఎలాంటి భరోసా లభించక సామాన్యులు అనేక కష్టాలు ఎదుర్కొన్నారు. తమ సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో అర్థంకాక సతమతమయ్యారు. అలాంటి వారికి విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ నిర్వహిస్తున్న "ప్రజాదర్బార్" భరోసా ఇస్తోంది. మంగళగిరితో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు ఉండవల్లి నివాసంలో యువనేతను నేరుగా కలిసి తమ సమస్యలను విన్నవిస్తున్నారు. సోమవారం పెద్దఎత్తున ప్రజలు తరలివచ్చారు. ప్రతి ఒక్కరి విజ్ఞప్తి స్వీకరించిన

...మిగతాది 2 లో



## పీర్జాదిగూడ కార్పొరేషన్లో కాంగ్రెస్ అరాచకం

3 లో

▸▸ మొదటిపేజీ తరువాయి

## సంక్షేమంపై వైఎస్ఆర్ ముద్ర

2009 లో రెండోసారి సీఎం అయ్యాక రాహుల్ గాంధీ ని ప్రధాని కావాలన్న దే లక్ష్యం అని వైఎస్ చెప్పిన మాటలు గుర్తున్నాయి. రాహుల్ గాంధీ ప్రధాని కాకుండానే వైఎస్ మనకు దూరం అయ్యాడు. వైఎస్ స్ఫూర్తి తో దేశంలో కాంగ్రెస్ కార్యకర్తలంతా కొట్లాడి రాహుల్ ని ప్రధాని చేయాలి. వైఎస్ ఆనాడు చేవెళ్ల నుంచి ఇచ్ఛాపురం వరకు చేసిన పాదయాత్ర నే భారత్ జోడో యాత్రకు స్ఫూర్తి. ఆ నాడు వైఎస్ పాదయాత్ర రాష్ట్రంలో కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకు వచ్చింది. రాహుల్ పాదయాత్ర తెలంగాణ, కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్ లో అధికారంలోకి తెచ్చిందని అన్నారు. రాహుల్ గాంధీ ప్రతిపక్ష నేతగా రాణిస్తుంటే దేశ ప్రధాని పదవికి ఆయన ఒక అడుగు దూరంలో ఉన్నాడనిపిస్తోంది. రాహుల్ ప్రధాని అయితేనే దేశం అభివృద్ధి చెందుతుంది. వైఎస్ 75 వ జయంతి సందర్భంగా ఆయన అభిమానులు రాహుల్ ప్రధాని కావాలన్న ప్రతిజ్ఞ తీసుకోవాలి. రాహుల్ గాంధీ కి పదవులు ముఖ్యం కాదు. అనుకుంటే 2004 నుంచి 2014 మధ్య లో పీఎం అయ్యేవారు. రాహుల్ గాంధీ ప్రధాని కావాల్సిన అవసరం ప్రస్తుతం దేశానికి ఉంది. రాహుల్ గాంధీ ని ప్రధాని చేయడానికి ఎవరైతే పూనుకుంటారో వారే నిజమైన వైఎస్ఆర్ అభిమానులు. వైఎస్ అభిమానులంతా కాంగ్రెస్ లోకి రావాలి. 2021 జూలై 7 న పీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు తీసుకున్నాను. మూడేళ్లలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నాం ... పార్టీని అధికారంలోకి తెచ్చుకున్నాం. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి పనిచేసిన 35 మంది నాయకులకు నామినేటెడ్ పదవులు ఇచ్చామని అన్నారు. ఎలాంటి పైరవీలు లేకుండా పార్టీ కోసం పని చేసిన, త్యాగం చేసిన వారికి పదవులు ఇచ్చాం. కష్టపడిన కార్యకర్తలకు అధికారంలో భాగస్వామ్యం కల్పించాలన్నదే మా ఉద్దేశం. కార్యకర్తలను కాపాడుకున్నపుడే పార్టీ బలంగా ఉంటుందని అన్నారు. .

## అభివృద్ధిపై ఫోకస్ పెడదాం

సిరిసిల్లలో మున్నూరుకాపు సంఘ కళ్యాణ మండపం అభివృద్ధి పనులకు శంకుస్థాపన "ఎన్నికలైపోయినయ్. ఇకపై ఒకరినొకరు తిట్టుకోవడం బంద్ చేద్దాం. రాజకీయ విమర్శలు, ఆరోపణలను పక్కనపెట్టి అభివృద్ధిపైనే ఫోకస్ చేద్దాం. కేంద్ర, రాష్ట్రాల సమన్వయంతోనే గ్రామాల్లో అభివృద్ధి సాధ్యం. గ్రామాలు పట్టణాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం దేశం అభివృద్ధి సాధ్యం. ఈ విషయం కేంద్రం పక్షాన సంపూర్ణ సహకారం అందించే బాధ్యత నేను తీసుకునేందుకు సిద్ధం" అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. సిరిసిల్లకు విచ్చేసిన బండి సంజయ్ కు బీజేపీ కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పట్టణంలోని మున్నూరుకాపు సంఘ కళ్యాణ మండపానికి విచ్చేసి రూ.10 లక్షల ఎంపీ లాడ్స్ నిధులతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. కళ్యాణ మండపం ఆవరణలో మొక్క నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బండి సంజయ్ ను సంఘం నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ ఏమన్నారంటే..

కుల సంఘం ఆఫీస్ ను నిర్మిస్తే ఆ సంఘంలోని నాయకులకే ఉపయోగపడుతోంది. కానీ కుల సంఘాల తరపున కళ్యాణ మండపాలు నిర్మిస్తే ఆ కులంలోని ప్రతి ఒక్కరికీ ఉపయోగపడుతోంది. ఇలాంటి వాటికి మాత్రమే ఎంపీ లాడ్స్ నిధులిస్తున్నా ఏ కుల సంఘమైనా సరే. ఆ కులంలోని పేదలకు సహాయ సహకారాలు అందిస్తూ ఆదుకున్నప్పుడు మాత్రమే కుల సంఘాలకు మనుగడ ఉంటుందనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. నేను మీలో ఒకడిని, మున్నూరు కాపు సంఘం చేపట్టే ప్రజోపయోగ పనులకు తనవంతు పూర్తి సహాయ సహకారాలందించేందుకు సిద్ధంగా ఉన్నా. మున్నూరుకాపు సంఘం పెద్దల ప్రతిపాదన మేరకు కంపౌండ్ వాల్ నిర్మాణానికి సహకరిస్తా.

రెండోసారి ఎంపీగా అత్యదిక మెజారిటీతో గెలిపించడంలో సిరిసిల్ల జిల్లా ప్రజల భాగస్వామ్యం ఉంది. రెండోసారి గెలవడంవల్లే మోదీ కేబినెట్ లో చోటు దక్కింది. జిల్లా అభివృద్ధి కోసం అహర్నిశలు క్రుషి చేస్తా. కేంద్ర ప్రభుత్వం విద్య, వైద్యం రవాణా జాతీయ రహదారులు, రైల్వేశాఖలతోపాటు సంక్షేమ రంగాలకు అత్యధిక ప్రాధాన్యతనిస్తోంది. ఆయా రంగాల నుండి నిధులు తీసుకొచ్చి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా. కానీ ఒక్కటి గుర్తుంచుకోవాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరస్పర సహకారంతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయి. కేంద్ర ప్రభుత్వం తరపున రాష్ట్రానికి సంపూర్ణ సహాయ సహకారాలు అందించే బాధ్యత నేను తీసుకుంటా. ఎన్నికలైపోయినయ్. ఇకపై ఒకరినొకరు తిట్టుకోవడం బంద్ చేద్దాం. రాజకీయ విమర్శలు, ఆరోపణలను పక్కనపెట్టి అభివృద్ధిపైనే ఫోకస్ చేద్దాం. కేంద్ర, రాష్ట్రాల సమన్వయంతోనే గ్రామాల్లో అభివృద్ధి సాధ్యం. గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం, దేశం అభివృద్ధి సాధ్యం. ఈ విషయం కేంద్రం పక్షాన సంపూర్ణ సహకారం అందించే బాధ్యత నేను తీసుకునేందుకు సిద్ధం. అందరూ సహకరించాలని కోరుతున్నా.

## బెయిల్ కోసం కవిత కొత్తవాదన

న్యాయవాదులు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. తాజాగా డిఫాల్ట్ బెయిల్ కోసం కవిత న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. నిర్ణీత వ్యవధిలోగా సీబీఐ దర్యాప్తు పూర్తిచేయలేకపోడంతో తమ క్లయింట్‌కు బయిల్ ఇవ్వాలని కవిత తరపు న్యాయవాదులు కోర్టులో పిటిషన్ వేశారు. వెంటనే డిఫాల్ట్ బెయిల్ ఇవ్వాలని న్యాయస్థానాన్ని కోరారు.

**కొత్త వ్యూహం..**

ఏదైనా ఒక కేసు దర్యాప్తు పూర్తిచేయడానికి చట్టంలో పలు నిబంధనలు ఉన్నాయి. నిర్దేశించిన సమయంలో దర్యాప్తు పూర్తిచేయకపోతే జ్యూడిషియల్ కస్టడీలో ఉన్న నిందితులకు బెయిల్ పొందే హక్కు ఉంటుంది. క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ సిఆర్ పి సి, నిందితులకు ఈ అవకాశాన్ని కల్పిస్తోంది. సీఆర్‌పీసీ 167(2) ప్రకారం ఏదైనా ఒక కేసుకు సంబంధించి దర్యాప్తు సంస్థలు నిర్దిష్ట గడువులోగా విచారణ పూర్తిచేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాల్సి ఉంటుంది. ఒకవేళ పోలీసులు సకాలంలో చార్జిషీట్ దాఖలు చేయకపోతే కోర్టు నుంచి అనుమతి తీసుకోవల్సి ఉంటుంది. అలాచేయని పక్షంలో నిందితులకు బెయిల్ పొందే అవకాశం ఉంటుంది. దీనిని డిఫాల్ట్ బెయిల్ అంటారు. ప్రతికేసు విషయంలో డిఫాల్ట్ బెయిల్ నింబధనలు ఒకే విధంగా ఉండవు. నేరాలు, కేసుల తీవ్రత ఆధారంగా గడువు ఉంటుంది. సాధారణంగా నిందితులను అరెస్ట్ చేసిన తర్వాత 24 గంటల్లో విచారణ పూర్తిచేయడం సాధ్యం కాదని భావిస్తే దర్యాప్తు సంస్థలు నిందితులను కోర్టులో ప్రవేశపెట్టి కస్టడీ కోరాల్సి ఉంటుంది. నిందితుడిని కోర్టులో ప్రవేశపెట్టిన తర్వాత ఆ వ్యక్తి జ్యూడిషియల్ కస్టడీకి వెళ్లిపోతాడు. అప్పటి నుంచి నిందితుడిని విచారించాలంటే న్యాయస్థానం అనుమతి తీసుకోవల్సి ఉంటుంది.

**గడువు దాటితే..**

ఏదైనా కేసులో నిందితుడికి కోర్టు విధించిన కస్టడీ గడువు ముగిసినా విచారణ పూర్తికాపోతే. దర్యాప్తు సంస్థలు కోర్టును మరింత గడువు కోరతాయి. దీంతో న్యాయస్థానం కస్టడీని పొడిగిస్తూ ఉంటాయి. మరణశిక్ష, యావజ్జీవ కారాగార శిక్ష లేదా కనీసం పదేళ్ల జైలు శిక్ష విధించే అవకాశం ఉన్న కేసుల్లో కస్టడీ గడువు గరిష్ఠంగా 90 రోజులు ఉంటుంది. మిగతా కేసుల విషయంలో గరిష్టంగా దర్యాప్తు సమయం 60 రోజులు ఉంటుంది. ఈ గడువు పూర్తయినా కూడా కేసు విచారణ పూర్తికాకపోతే నిందితులు బెయిల్ పొందే చట్టబద్ధమైన హక్కునే డిఫాల్ట్ బెయిల్ అంటారు. కవిత కేసుకు సంబంధించి ఈ గడువు పూర్తవడంతో ఆమె తరపున లాయర్లు డిఫాల్ట్ బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

యువనేత.. పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు.

రిటైర్డ్ హెడ్ కానిస్టేబుల్ అయిన తన భర్తను ఆస్తి కోసం వారి అన్నదమ్ములు క్రూరంగా హత్య చేశారని, తగిన న్యాయం చేయాలని పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన ఇంటి పుష్పావతి, ఆమె కుమారుడు సురేష్ మంత్రి లోకేష్ ను కలిసి కన్నీటిపర్యంతమయ్యారు. 2013లో ఇంటి రామలింగం హెడ్ కానిస్టేబుల్ గా ఉద్యోగ విరమణ పొందారు. అప్పటి నుంచి స్వగ్రామంలోనే నివసిస్తున్నారు. రామలింగానికి చెందిన రెండెకరాల పొలాన్ని గత ప్రభుత్వ అండతో ఆయన సోదరులు కబ్జా చేశారు. దీనిపై కలెక్టర్ కు ఫిర్యాదు చేయడంతో పథకం ప్రకారం ఆయన్ను హత్య చేశారు. వారి 11 ఆవులను చంపడంతో పాటు కొబ్బరిచెట్లు నరికివేసి భయభ్రాంతులకు గురిచేశారు. పోలీసులకు ఫిర్యాదు చేయగా.. పాలకొల్లు గ్రామీణ సీఐ, ఎస్సై నిందితులతో కుమ్మక్కై కేసును నీరుగార్చాని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. కేసును రీఓపెన్ చేసి తమకు న్యాయం చేయాలని కోరారు. సదరు విజ్ఞప్తిపై స్పందించిన మంత్రి లోకేష్.. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

# 3 రోజులు.. వానలో... వానలు

✍ **జయభేరి, హైదరాబాద్, జూలై 8,:**

వర్షాకాలం వచ్చి నెల దాటినా తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటి వరకు సరైన వర్షాలు లేవు. పైగా ఉక్కపోత కొనసాగుతోంది. అడపాదడపా వర్షాలు పడుతున్నా... భూగర్భజలాలు కూడా పైకి రాలేదు. దీంతో... ఇంకా వేసవికాలం కొనసాగుతూనే ఉందా..? అని అనిపిస్తోంది. హైదరాబాద్‌లో ఇంకా వాటర్ ట్యాంకర్లు తిరుగుతూనే ఉన్నాయి. సరైన వర్షాలు పడి ఉంటే... ఇప్పటికే భూగర్భజలాలు మెండుగా ఉండేవి. కానీ... ఈఏడు ఆ పరిస్థితిలేదు. దీంతో... వర్షాల కోసం ఎదురుచూస్తున్నారు తెలుగు రాష్ట్రాల ప్రజలు. ఈ సమయంలో చల్లటి వాన కబురు చెప్తోంది భారత వాతావరణ శాఖ. తెలుగు రాష్ట్రాల్లో మూడు రోజుల పాటు వర్షాలు దంచికొడతాయని అంచనా వేస్తోంది. అంతేకాదు... తెలంగాణలో అన్ని జిల్లాలకు ఎల్లో అలర్ట్ కూడా జారీ చేసింది. ఈ వర్షాలతో అయినా ఉక్కపోత పోయి... వర్షాకాలం వచ్చిందే ఫీలింగ్ వస్తుందేమో చూడాలి.పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఆంధ్రప్రదేశ్ తీరం మీదుగా ఉపరిత ఆవర్తనం కొనసాగుతోంది. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో వర్షాలు పడతాయని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) తెలిపింది.

ఉపరితల ఆవర్తనం ప్రభావంతో వచ్చే మూడు రోజుల పాటు ఆంధ్రప్రదేశ్ లో వర్షాలు కురుస్తాయని అంచనా వేస్తున్నారు వాతావరణ శాఖ అధికారులు. ఏపీలోని పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్తున్నారు. అలాగే... రాయలసీమతోపాటు మరికొన్ని చోట్ల భారీ వర్షాలు కురుస్తాయని కూడా తెలిపారు. విశాఖ, పార్వతీపురం, అల్లూరి సీతారామరాజు, కాకినాడ, అనకాపల్లి, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల్లో ఒక మోస్తరు వర్షం కరవొచ్చని అంచనా వేస్తున్నారు. వర్షం పడే సమయంలో... గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని.. వాతావరణ శాఖ అధికారులు ప్రకటించారు. విజయనగరం, శ్రీకాకుళం, కృష్ణ, ప్రకాశం, చిత్తూరు, తిరుపతి,



నంద్యాల, శ్రీసత్యసాయి, అన్నమయ్య, పల్నాడు జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు పడతాయని తెలిపింది వాతావరణ శాఖ.

**తెలంగాణకు ఎల్లో అలర్ట్**

తెలంగాణకు ఇవాళ భారీ వర్ష సూచన ఉన్నట్టు ప్రకటించింది ఐఎండీ (IMD). హైదరాబాద్‌లో కూడ కుండపోత వర్షం కురుస్తుందని తెలిపింది. ఇవాళ మాత్రమే కాదు... ఐదు రోజులపాటు తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురుస్తాయని... వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. తెలంగాణలోని అన్ని జిల్లాలకు రెండు రోజుల పాటు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. ఇక..సాయంత్రం 4గంటల తర్వాత హైదరాబాద్‌లో భారీ వర్షం కురుస్తుందని అంచనా వేస్తున్నారు. వర్షం కురిసే సమయంలో గాలుల వేగం పెరిగే అవకాశం ఉందని తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. అలాగే... నిజామాబాద్, కామారెడ్డి, కరీంనగర్, మెదక్, సంగారెడ్డి, నల్లగొండ, రంగారెడ్డి, మహబూబ్‌నగర్‌లో కూడా వర్షాలు కురుస్తాయి.

తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటికే పలు చోట్ల వర్షాలు పడుతున్నాయి. అయితే... పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఆంధ్రప్రదేశ్ తీరం మీదుగా కొనసాగుతున్న ఉపరిత ఆవర్తనం ప్రభావంతో... మూడు నుంచి నాలుగు రోజుల పాటు వర్షాలు కొనసాగనున్నాయి. మరోవైపు.. కేరళ నుంచి గుజరాత్ తీరం వెంబడి ద్రోణి వస్తరించి ఉంది. దీని కారణంగా... అరేబియా సముద్రంలో నైరుతి రుతుపవనాలు వేగంగా కదులుతున్నాయి. దీంతో... దక్షిణాది రాష్ట్రాల్లో వర్షాలు దంచికొడతాయని అంచనా వేస్తున్నారు.

**దేశవ్యాప్తంగా వర్షా లు**

తెలుగు రాష్ట్రాల్లోనే కాదు... 11 రాష్ట్రాలకు భారీ వర్ష సూచన ఉంది. ఇప్పటికే ఉత్తరాఖండ్‌లో వర్ష బీభత్సం కొనసాగుతోంది. భారీ వర్షాలు, వరదలతో... ఉత్తరాఖండ్ జలవిలయంగా మారింది. లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. వేలాది మంది నిరాశ్రయులయ్యారు. కొండచరియలు విరిగి పడి... రహదారులు మూతపడ్డాయి. వర్షాల కారణంగా ఇప్పటికే చార్‌ధామ్ యాత్ర కూడా ఆపేశారు. ఉత్తరాఖండ్‌తోపాటు... యూపీ, బిహార్, అసోంలో కూడా వర్షాలు పడుతున్నాయి. వీటితోపాటు... ఇవాళ ఒడిశా, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లోనూ వర్షాలు పడతాయని ఐఎండీ తెలిపింది.

## కార్పొరేషన్లకు నూతన చైర్మన్ల నియామకం

అభివృద్ధి సంస్థ చైర్‌పర్సన్: శోభారాణి, వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్: ఎం వీరయ్య, విత్తనాభివృద్ధి చైర్మన్: అన్వేష్ రెడ్డి, ఆగ్రో పరిశ్రమల అభివృద్ధి సంస్థ: కాసుల బాలరాజు, సంగీత నాట్య అకడామీ చైర్‌పర్సన్: అలేఖ్య పుంజాల, ఎంబిసి కార్పొరేషన్ చైర్మన్: జైపాల్, ఆయిల సీడ్స్ అభివృద్ధి సంస్థ చైర్మన్: జంగా రాఘవరెడ్డి, బిసి కార్పొరేషన్ చైర్మన్: నూతి శ్రీకాంత్, ఎస్‌సి కార్పొరేషన్ చైర్మన్: ఎన్ ప్రీతం, ఎస్‌టి కార్పొరేషన్ చైర్మన్: బెల్లయ్య నాయక్, గిరిజన కార్పొరేషన్ చైర్మన్: కె తిరుపతి, మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్: ఎంఎ జబ్బార్, రాష్ట్ర సహకార సంఘం చైర్మన్: మానాల మోహన్‌రెడ్డి, గిడ్డంగుల సంస్థ చైర్మన్: నాగేశ్వర్ రావు, ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్: జ్ఞానేశ్వర్ ముదిరాజ్, మత్ససహకార సమాఖ్య చైర్మన్: మెట్టు సాయికుమార్, గ్రంథాలయ పరిషత్ చైర్మన్‌రియాజ్ , అటవీ అభివృద్ధి చైర్మన్: పొదెం వీరయ్య, ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మన్: కాల్వ సుజాత, పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్: గురునాథ్ రెడ్డి, సెట్ విన్ చైర్మన్: గిరిధర్ రెడ్డి, హస్త కళల అభివృద్ధి చైర్మన్: నాయుడు సత్యనారాయణ, ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్: అనిల్, టిజిఐఐసి చైర్‌పర్సన్: నిర్మలా జగ్గారెడ్డి, వాణిజ్య ప్రోత్సాహక కార్పొరేషన్ చైర్‌పర్సన్: ప్రకాశ్ రెడ్డి, సాంకేతిక సేవల అభివృద్ధి సంస్థ చైర్మన్: మన్నె సతీష్ కుమార్, పట్టణ ఆర్థిక మౌళిక సదుపాయాల అభివృద్ధి సంస్థ చైర్మన్: చల్లా నరసింహారెడ్డి, శాతవాహన పట్టాణాభివృద్ధి సంస్థ చైర్మన్: కె నరేందర్ రెడ్డి, కాకతీయ పట్టాణాభివృద్ధి చైర్మన్: ఇ వెంకటరామిరెడ్డి, రహదారి అభివృద్ధి సంస్థ చైర్మన్: మల్‌రెడ్డి రంగారెడ్డి, పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్: పటేల్ రమేశ్ రెడ్డి, తెలంగాణ ఫుడ్స్ చైర్మన్: ఎంఎ ఫహీమ్.

## వైఎస్ఆర్‌కు ఘన నివాళి

వైఎస్ జగన్ తన ఎక్స్ ఖాతాలో ఒక సందేశాన్ని ఇచ్చారు. 'వైఎస్ఆర్ 75వ పుట్టిన రోజు తమకు పండుగ రోజని. అలాగే కోట్లాది కుటుంబాలు ఇవాళ మహానేతను జ్ఞాపకం చేసుకుంటున్నాయన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు రాజన్న పుట్టిన రోజు సందర్భంగా అనేక సేవాకార్యక్రమాలు చేస్తున్నారని తెలిపారు. ప్రజా శ్రేయస్సు కోసం మీరు చూపిన మార్గం తమకు శిరోధార్యం అని కీర్తించారు. జీవితాంతం మీరు పాటించిన క్రమశిక్షణ, చేసిన కఠోర శ్రమ, రాజకీయాల్లో చూపిన ధైర్యసాహసాలు తమకు మార్గం అని అన్నారు. వైఎస్ఆర్ ఆశయాల సాధనే లక్ష్యంగా, కోట్లాది కుటుంబాల క్షేమమే ధ్యేయంగా చివరివరకూ తాము కృషి చేస్తామని తెలిపారు.. అనంతరం వైఎస్ఆర్ తనయ వైఎస్ షర్మిల కూడా ఇడుపులపాయకు చేరుకుని తండ్రి రాజశేఖర్ రెడ్డికి నివాళులు అర్పించారు. ఆమెతో కూడా తల్లి విజయమ్మ పాల్గొనడం ఆసక్తిని కలిగించింది. ఒక తల్లిగా ఇద్దరు బిడ్డలను సమానంగా చూస్తానన్న సందేశాన్ని దివంగత నేత వైఎస్ఆర్ ఘాట్ సాక్షిగా తెలిపారు. ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలతో పాటు భర్త అనిల్, కొడుకు, కోడలు, కుమార్తె, కాంగ్రెస్ పార్టీ నాయకులు తులసి రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు. వైఎస్ఆర్ ఘాట్ లో తండ్రికి నివాళి అర్పించిన తరువాత వైఎస్ షర్మిల మంగళగిరి బయలుదేరి వెళ్లారు.

## ఇట్లాంటి దుర్మార్గపు నీతిమాలిన పనులను చూడలేదు

▸▸ ఈటల రాజేందర్, ఎంపీ మల్కాజిగిరి.

✍ **జయభేరి, హైదరాబాద్ :**

ప్రభుత్వ వ్యవస్థలు ప్రజల సమస్యలను పరిష్కరించాలి కానీ వారినే ఇబ్బంది పెట్టకూడదు. దీనికి కేసీఆర్ ప్రభుత్వం రేవంత్ ప్రభుత్వం అతీతం కాదు. పీర్జాదిగూడ వాసులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. కలెక్టర్, డిప్యూటీ సీఎం, జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబులకు ఫోన్ చేస్తే ఎవరు ఆన్సర్ చేయలేదు. వీరికి అధికారం కట్టబెడితే వీరు చేసే వాలకమేంటో తెలంగాణ ప్రజలు గమనించాలి. 24 ఏళ్లుగా ఇట్లాంటి దుర్మార్గపు నీతిమాలిన పనులను చూడలేదు. కాంగ్రెస్ నాయకులు.. ధర్మం న్యాయం అని మాట్లాడుతున్నారు పేదవారి మీద దండయాత్ర చేయడమా మీ న్యాయం. పేదల ఇళ్లను కూల్చడమే నీ ప్రభుత్వ కర్తవ్యమా? నీకు అధికారం ఇందుకే కట్ట పెట్టారా ? ఒక ఎంపీ ఫోను కూడా ఎత్తకుండా మీరేం పాలన చేస్తున్నట్టు. గత ప్రభుత్వం అన్యాయం చేస్తుందని మొసలి కన్నీరు కార్చారు కదా మీరు చేస్తున్నది ఏంటి? పదేళ్లు అధికారం లేదు అందుకున్న కాడికి దండుకున్నట్టు బిజీ అయిపోయినారు. ప్రజల సమస్యల పట్ల మీకు చిత్తశుద్ధి లేదు అనడానికి ఇది నిదర్శనం. ఇది ఆరంభం మాత్రమే.. ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గపు నీచమైన పనులను బిజెపి చూస్తూ ఉండదు. కేసులు పెట్టినవారు జైల్లో పెట్టించిన వారి గతి ఏమైందో చూస్తూనే ఉన్నాం. అధికారులు రాజకీయ నాయకులు చెప్పగానే వెళ్లి దాడులు చేస్తారా చట్టం వ్యవస్థ లేదా.. మీరేం కలెక్టరు, మీరేం సిపి. సిస్టం మరిచి చట్టం మరచి బానిసల్లాగా పని చేసిన ఐఏఎస్ అధికారులు గతంలో జైలు పాలయ్యారు అనే విషయం మర్చిపోవద్దు.

ఖబర్దార్ అని హెచ్చరిస్తున్నాను. నేను ఏ అధికారికి వ్యతిరేకం కాదు కానీ.. పైనుంచి ఆదేశాలు ఉన్నాయని పేదల మీద దౌర్జన్యం చేస్తే ఖబర్దార్ అని హెచ్చరిస్తున్నాను. ప్రజల పైసలతో జీతాలు తీసుకుని బ్రతికే మీరు ప్రజల మీద దౌర్జన్యం చేస్తారా. ప్రభుత్వాలు ఉంటాయి పోతాయి నాయకులు ఉంటారు పోతారు కానీ.. అధికారులు బానిసలు కాదు. అలా చేస్తే మీకు పనిష్మెంట్ తప్పదు. సాయిప్రియా ఎంక్లేవ్, పర్వత నగర్ కూలగొట్టబడ్డ ఇళ్లకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాను. పర్వతపురం ఇల్లు కూలగొట్టడంపై మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మంత్రిగా ముఖ్యమంత్రి స్పందించాలని, విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నాను. మీ అబ్బ జాగీరు కాదు. రెవెన్యూ అధికారులకు హెచ్చరిక జారీ చేస్తున్నాను.. బీ కేర్ఫుల్ మీరు బానిసలు లెక్క పని చేయవద్దు. ప్రజాగ్రహానికి గురిగాక తప్పదు.

**సాలార్‌జంగ్ కంచె 350 ఎకరాలు**

ఉప్పల్ పక్కకి పీర్జాదిగూడ కార్పోరేషన్ తెలంగాణ ఏర్పడ్డ తర్వాత ఏర్పడింది. అందులో ఒక గ్రామం పర్వతాపురం. సాధారణంగా ఒక గ్రామం ఒకే రెవెన్యూ కింద ఉంటుంది. కానీ పర్వతాపురం గ్రామం మాత్రం 3 రెవెన్యూలుగా కొనసాగిన గ్రామం. ఆ గ్రామంలో సాలార్‌జంగ్ కంచె 350 ఎకరాలు కలిగి దానికి ఓనర్ బుదురామ్ సింగ్. వాళ్ల కుమారులు రంజిత్ సింగ్, రామ్‌చందర్ సింగ్, దీప్ చంద్, విక్రమ్ సింగ్, పూల్ చంద్ సింగ్ వారికి 5గురు కుమారులు. అయితే ఆ 350 ఎకరాల సాలార్‌జంగ్ కంచెకు మ్యాప్ లేదు,సర్వే నెంబర్ కూడా లేదు. అయినప్పటికీ వారు దానిని 1985 నుంచి ఎకరం 10,000/లు, 20,000/ లకు అమ్ముకుంటూ వచ్చారు. అప్పటి నుంచి అమ్ముకుంటూ వస్తే దానిని ప్రధానంగా కొనుగోలు చేసిన వారు సత్యనారాయణ కాలనీ 90 ఎకరాలు కొన్నారు. ఆ తదుపరి సాయి ప్రియ ఎన్‌క్లేవ్ 100 ఎకరాలు కొన్నారు. వారు శశిధర్ రెడ్డి, సుకేంధర్ రెడ్డి. ప్రస్తుతం వారిద్దరు కాంగ్రెస్ పార్టీ నాయకులుగా కొనసాగుతున్నారు. అదే విధంగా సాయి ఐశ్వర్య 80 ఎకారలు కొన్నారు. ఈ విధంగా వారు 350 ఎకరాల భూమిని అమ్మడం జరిగింది.

ఈ భూమికి 2002లో మ్యాప్, సర్వే నెంబర్ ఫిక్స్ అయ్యింది. దీనికి ఎక్కడ కూడా లాండ్ సీలింగ్ ప్రకారంగా.. ఏ పార్ట్‌లో లాండ్ సేలింగ్ ఉంది. ఏ పార్ట్‌లో ఏ సర్వే నెంబర్ ఉంది అనేది ఎక్కడా ఫిక్స్ అయ్యి లేదు. దీంట్లో సాయిప్రియ ఎన్‌క్లేవ్‌కు సంబంధించి అంతా చిన్న ఉద్యోగులు నెలకి 500లు చొప్పున అలా సంవత్సరానికి 6000లు చొప్పున ఇన్‌స్టాల్ మెంట్లు కడితే ఆ లాండ్ వచ్చింది. ఒక్క మాటలో చెప్పాలంటే చాలా పేదవాళ్లు.. రెక్క ఆడితే గానీ.. డొక్క ఆడని పరిస్థితి ఉన్నవాళ్లు ఆనాడు 30 ఏళ్ల క్రితం ఈ భూమిని కొనుక్కున్నారు.ఆ తదుపరి కొంతమంది ఇళ్లు కట్టుకున్నారు. ఇంతలోనే దానిలో 2002 తర్వాత కొంత సమస్య వచ్చింది. లాండ్ సీలింగ్ ప్రక్రియలో కొంత భూమి పోతుందని తెలిసింది. కానీ ఎవరు దానిని పట్టించుకోలేదు. ఆ సాయిప్రియ ఎన్‌క్లేవ్ మొన్న కాంగ్రెస్ పార్టీ వచ్చిన తర్వాత వాళ్లకు అన్ని అనుమతులు ఉన్నప్పటికీ అకారణంగా వాళ్లు కట్టుకున్నటువంటి ఇళ్లను ప్రభుత్వం కూల్చేసింది. అయినా దాని గురించి అడిగే నాథుడు లేదు. ఎలా అయితే తెలంగాణా రాగానే అయ్యప్ప ఎస్టేట్స్ కూలగొట్టి భయభ్రాంతులకు గురి చేశారో..దారికి తెచ్చుకునే ప్రయత్నం చేశారో దాని వెనుక అనేక వ్యాపారాలు, డబ్బుల సంపాదనకు ఇదైందో ఇక్కడ కూడా అదే మొదలైంది. ఇప్పుడది అంతా కాస్ట్‌లీ భూమి అయిపోయింది. కాగా గజం అక్కడ 50 వేలు పలుకుతోంది. అడిగేవాడు లేడు అప్పటి కలెక్టర్లు, ఎమ్మార్వోలు, ఆర్డీఓలు ఎందుకు అనుమతులు ఇచ్చారు. ఎందుకు వాళ్లకు GHMC వాళ్లు కూడా పర్మిషన్ ఇచ్చారు. కొంతమంది లోన్స్ కూడా తీసుకున్న దానిపై ఎవరు ఆలోచన చెయ్యట్లేదు. దీనిని బట్టి ప్రభుత్వానికి సామాన్యుల పట్ల ఎంత చిత్తశుద్ధి ఉందో మనకు అర్థం కావాలి. బుద్ధి ఉండాల్సిన విషయం ఎన్టీఆర్ దగ్గర నుంచి రేవంత్ రెడ్డి వరకు ప్రభుత్వాలు మారిపోయాయి. అయితే కేవలం రేవంత్ రెడ్డి ప్రభుత్వంలోనే వాళ్ల ఇళ్లను కూలగొట్టారు.

అప్పుడప్పుడు మన దగ్గరకు కూడా వచ్చి ఎల్బీ నగర్‌లో ఇవి ప్రభుత్వ భూములు అని చెప్పి 30 ఏళ్ల క్రితం కొనుకున్న , బ్యాంక్ లోన్స్ తీసుకుని ఇళ్లు కట్టుకున్న ఇళ్లు మొన్న కేసీఆర్ వచ్చిన తర్వాత మునుగోడు ఎన్నికల సందర్భంగా GO నెంబర్. 118 ని చెప్పి రెగ్యులరైజ్ చేసే ప్రయత్నం చేశారంటే ఎంత దారుణమైన సిస్టమ్ ఉందో మనం అర్థం చేసుకోవాలి. ఇక్కడ ఉప్పల్‌లో 40 ఏళ్ల క్రితం కట్టుకున్నారు. కాలనీలు కూడా భూములు చేతులు మారడం కాదు ఇళ్లు కూడా చేతులు మారిపోయాయి. కట్టుకున్నోళ్లు,అమ్ముకున్నోళ్లు అలా జరుగుతూనే ఉంది. కాగా బోడుప్పల్‌లో అవి వక్ఫ్ భూములు అని వారిని 40 ఏళ్ల తర్వాత ఇబ్బంది పెడుతున్నారు. అంటే రాజ్యం అనేది ఏదైనా సమస్య వస్తే పరిష్కరించేటట్లు ఉండాలి గానీ.. రాజ్యమే హింస పెట్టే దౌర్భాగ్య పరిస్థితి దాపరించింది. ఆనాడు కేసీఆర్ ప్రభుత్వంలో..ఈనాడు రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో దాపరించింది.

దీంట్లో ఒక చిన్న బిట్ ఎంత దుర్మార్గం అంటే ఓ 6గురు వాళ్లు చిన్న వాళ్లు. వాళ్లు కొనుకున్న గజాలు రజినీ కుమార్ 110 గజాలు.. గజం రూ.50వేల పైచిలుకు పెట్టి కొనుక్కున్నాడు. అదే విధంగా మల్లేశ్ 147 గజాలు. సాధారణంగా పైసలు ఉన్నవాళ్లు కొనుక్కుంటారా.. వీళ్లంతా చిన్నవాళ్లు ఫ్లోరింగ్ పని చేసేవాళ్లు, ప్లంబింగ్ పని చేసే వాళ్లు, సెంట్రిగ్ పని చేసేవాళ్లు, ప్రైవేట్ కంపెనీలో పనిచేసేవాళ్లు. రజినీ కుమార్ 110 గజాలు బేకరి నడుపుకుంటాడు. మల్లేశ్ 147 గజాలు మేస్త్రి పని చేస్తాడు. అదే విధంగా జి.రాములు 147 గజాలు ప్రైవేట్ ఉద్యోగిని. స్వామి 153 గజాలు టైల్స్ వేసుకొని బ్రతుకుతాడు. రంజిత్ కుమార్ వాళ్లిద్దరు ప్రైవేట్ ఉద్యోగులు 150 గజాలు,150 గజాలు. సుధాకర్ 153 గజాలు.వాళ్లు ఇళ్లు కట్టుకున్నారు. రామ్‌దాస్ గౌడ్ ఇప్పుడు కౌన్సిలర్,వైస్ చైర్మన్ ఏ పోస్టులో ఉన్నారో నాకు తెలియదు. వారు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు. ఆయన దగ్గర కొనుక్కున్నప్పుడు ఇంకో కౌన్సిలర్ పోచయ్య మధ్యవర్తిగా ఉండి ఇప్పించాడు. ఇవాళ ఈ పోచయ్య కాంగ్రెస్ పార్టీకి రావట్లేదు అని చెప్పి ఈ 2054 గజాలు జాగాలో ఎవరైతే అమ్ముకున్నారో వాళ్ల ఇళ్లు కూడా కూలగొట్టారు. ఇవి రాజకీయ ప్రేరేపిత కూల్చివేతలు.

# పీర్జాదిగూడ కార్పొరేషన్లో కాంగ్రెస్ అరాచకం

- అనుమతులు ఉన్నాఇండ్లను కూల్చిన కాంగ్రెస్ ప్రభుత్వం...
- సీలింగ్ అండ్ ముసుగులో 100 కోట్లకు స్కెచ్.. అడ్డుకున్న మేయర్, కార్పొరేటర్లు
- మేయర్ ను కింద పడేసి కార్పొరేటర్లను నిర్బంధించిన పోలీసులు...
- సుధీర్ రెడ్డి కనుసన్నలోని వ్యవహార అంతా...
- ప్రజల ఇళ్ళను కూల్చివేసిన ఘటనపై... వడ్డీతో సహా చెల్లిస్తామని కేటీఆర్ హెచ్చరిక...
- బాధితులను పరార్శించిన ఎంపీ ఈటెల రాజేందర్..
- కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై తీవ్ర అసహనం...
- రాజకీయ కక్షల కోసం అమాయకుల ఇండ్లను కూల్చివేసార్... మేయర్ జక్క వెంకట్ రెడ్డి.



**జయభేరి, మేడిపల్లి :**

ఆ ప్లాట్లకు 2008 లోనే ప్రభుత్వం క్రమబద్ధికరించింది.. ఆ భూములు పట్టా భూములుగా రెవిన్యూ అధికారులు ఎంవోసి జారీ చేశారు. ప్రభుత్వం అనుమతులకు లోబడి ప్లాట్లకు పీర్జాదిగూడ మున్సిపల్ అధికారులు నిర్మాణం అనుమతులు జారీ చేశారు. కానీ మాజీ ఎమ్మెల్యే చేసిన కుట్రకు ఈ అమాయక ప్రజల ఇండ్లు నెలమట్టం అయ్యాయి.. కూల్చి వెతలను అడ్డుకున్న మేయర్ జక్క వెంకట్ రెడ్డి ని కింద పడేసారు. కార్పొరేటర్లను, నాయకులను పోలీస్ స్టేషన్ లో నిర్భందించారు. ఆ ప్రాంతంలో వందల ఇండ్లు నిర్మాణం జరిగినప్పటికి కేవలం నాలుగు ఇండ్లను లక్ష్యంగా చేసుకొని కూల్చి వేతలు జరిగాయి. రాష్ట్రంలోనే సంచలనం సృష్టించిన ఈ సంఘంటన మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండలం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిదిలోని పర్వాతాపూర్ లో జరిగింది.





ఓ మాజీ ఎమ్మెల్యే రాజకీయ కక్ష సాధింపులకు అమాయక ప్రజల ఇండ్లు నెలమట్టం అయ్యాయి. సోమవారం ఉదయం పర్వతాపూర్ సర్వేనెంబర్ 1 లోని ఇండ్లను అధికారులు కూల్చివేశారు. అయితే ఆ ప్రాంతంలో వందల ఇండ్లు ప్రభుత్వ అనుమతులతో నిర్మాణం అవుతున్నాయి. కానీ అధికారులు సీలింగ్ ల్యాండ్ ఉందంటూ వందల ఇండ్ల మధ్యలో ఉన్న ఓ నాలుగు ఇండ్లను మాత్రమే ఎంపిక చేసుకొని కూల్చివేతలు షూరూచేశారు. విషయం తెలుసుకున్న మేయర్ జక్క వెంకట్ రెడ్డి, కార్పొరేటర్లు, నాయకులు, కాలనీవాసులు, ప్రజలు సంఘటన స్థలానికి వెళ్లి అడ్డుకునే ప్రయత్నం చేయగా మేయర్ అని చూడకుండా పోలీసులు మేయర్ ను కింద పడేయడంతో పాటు బీఆర్ఎస్ కార్పొరేటర్లను, నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించారు. ఈ గొడవ తెలుసుకున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను వడ్డీతో సహా చెల్లిస్తామని. ప్రజా పరిపాలన పేరుతో అధికారంలోకి వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆస్తులను కొల్లగొట్టే ప్రయత్నం చేస్తుందన్నారు. ఇండ్లకు కూల్చివేత విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ సంఘటన స్థలానికి వచ్చి అధికారుల, కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వ అనుమతులతో నిర్మించుకుంటున్న ఇండ్లను ఎలా కూల్చివేస్తారంటూ మండిపడ్డారు.

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ట్విట్టర్ ద్వారా స్పందిస్తూ.... కాంగ్రెస్ నాయకులు అమ్మిన, కాంగ్రెస్ ప్రభుత్వం క్రమబద్ధీకరణ చేసిన ప్లాట్లలో నిర్మించుకుంటున్న ప్రజల ఇండ్లను మేడ్చల్ మాజీ సుధీర్ రెడ్డి ఏమి ఆశించి ఈరోజు కూలగొట్టించాడో ఒకసారి విచారణ చేపించండని రేవంత్ రెడ్డి ని కోరారు. ప్రజా పాలనలో ప్రజలకు మద్దతు వెల్లిన బీఆర్ఎస్ నాయకులను పోలీసులతో నిర్బంధిస్తారా..? మీకు అన్నగా ప్రచారం చేసుకుంటూ సుధీర్ రెడ్డి మేడ్చల్ అసెంబ్లీ పరిధిలో చేస్తున్న అరాచకాలపై మీరు ఇంటెలిజెన్స్ నివేదిక తెప్పించుకోండి. లేదంటే ప్రజలు తిరగబడుతారు. మీ నిర్బంధాలు ప్రజాగ్రహాన్ని నిలువరించలేరన్నారు.. అమాయక ప్రజలకు ఈ ప్లాట్లు అమ్మింది కాంగ్రెస్ నాయకుడు రాందాస్ గౌడ్, మరో కాంగ్రెస్ నాయకుడు జగదీశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ కార్పొరేటర్ అమర్ సింగ్ కుటుంబం. ఈ ప్లాట్లను 2008లో నాటి సీఎం రాజశేఖర్ రెడ్డి ఉన్నప్పుడు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం క్రమబద్ధీకరించింది. గతంలో రెవెన్యూ అధికారులు ఇది పట్టా భూమిగా ఎన్వోసీ జారీ చేశారు. ప్రభుత్వ నిబంధనలకు లోబడి మున్సిపల్ అధికారుల అనుమతి తీసుకొని చాలా మంది ప్రజలు బ్యాంకుల నుంచి రుణాలు తీసుకొని ఇంటి నిర్మాణం చేసుకుంటున్నారు. కానీ మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అధికారులను వేధించి అమాయక ప్రజలు లక్షలు పోసి నిర్మించుకున్న ఇండ్లను ఈ రోజు కూలగొట్టించాడు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని సాయిప్రియ, సత్యనారాయణ పురం కాలనీ ప్లాట్ల యజమానుల సమస్యను శాశ్వతంగా తీర్చాలనే లక్ష్యంతో నాడు బీఆర్ఎస్ ప్రభుత్వం 118 జీవో పరిధిలో చేర్చి ప్లాట్ ఓనర్స్ కు మేలు చేయడం జరిగింది. కానీ ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అసమర్థ ప్రభుత్వం అమాయక ప్లాట్ ఓనర్స్ ఇండ్లను కూల్చివేస్తోందని దుయ్యపట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలపై కక్షగట్టి చేస్తున్న వేధింపులకు ప్రజలు ముగింపు పలకడం ఖాయం. భవిష్యత్తులో మా బీఆర్ఎస్ పార్టీ మళ్ళీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ ప్లాట్ ఓనర్లను న్యాయం చేయడం జరుగుతుంది. మా బీఆర్ఎస్ పార్టీ మేయర్ జక్క వెంకట్ రెడ్డిని, కార్పొరేటర్లను మీరు వేధిస్తున్నారు. మేము ఇలా వేధించాలి అనుకుంటే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నామరూపాల్లేకుండా పోయేది. కాంగ్రెస్ ప్రభుత్వం వేధింపులకు మళ్ళీ వడ్డీతో సహా చెల్లిస్తాం. మా నాయకులను, మా మేయర్ ను, మా కార్పొరేటర్లను కంటికి రెప్పలా కాపాడుకుంటమన్నారు.





### కాంగ్రెస్ దుర్మాగ్గాన్ని అడ్డుకుంటాం...

*- ఈటెల రాజేందర్, మల్కాజ్గిరి ఏంపి*

అక్రమ కట్టడాల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం చిరుద్యోగుల ఇళ్లు కూల్చివేస్తోందని ఆరోపించారు ."సాయిప్రియ ఎవ్లో చిన్న చిన్న ఉద్యోగులు, నిరుపేదలు 30 ఏళ్ల కిందట భూములు కొనుగోలు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అక్కడున్న నిర్మాణాలను అకారణంగా కూల్చేశారు. భూముల ధరలు పెరిగాయని ఇప్పుడు కూల్చివేయటందారుణం.అవి అక్రమ భూములు అయితే.. ఆనాడు ఇళ్ల నిర్మాణానికి, గృహ రుణాలకు ఎలా అనుమతి ఇచ్చారో సమాధానం చెప్పాలి. సమస్య ఉత్పన్నమైతే పరిష్కరించాల్సిన ప్రభుత్వం హింసకు గురిచేయడం సబబు కాదు. కాంగ్రెస్ వైఖరి వల్ల 300 మంది రోడ్డున పడ్డారు. 30, 40 ఏళ్ల క్రితం కొనుగోలు చేసిన భూముల విషయంలో ఇప్పుడు కలుగజేసుకోవటం సరికాదు.పీర్జాదిగూడలో పేదల ఇళ్లు కూల్చేయడం దారుణం. ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గాన్ని కచ్చితంగా అడ్డుకుంటుంది" అని ఈటల స్పష్టం చేశారు.



### దమ్మ్ముంటే ప్రజాక్షేత్రంలో కొట్లాడుదాం....

**- మేయర్ జక్క వెంకట్ రెడ్డి.**

అవిశ్వాసం నెగ్గలేక మొన్న కిడ్నాప్, నిన్న తప్పుడు కేసులు, నేడు అమాయకుల ఇండ్లపై దాడులుకు పాల్పడుతున్న సుధీర్ రెడ్డి..నిజంగా దమ్ముంటే ప్రజా క్షేత్రంలో కొట్లాడాలి కాని ఇలా దొడ్డిదారిలో ప్రజా ప్రతినిధులను భౌతికంగా, మానసికంగా, ఆర్థికంగా నష్టం కలిగించి, హింసించి గెలవాలనుకోవడం సిగ్గుచేటు. కాంగ్రెస్ ప్రభుత్వం వేధింపులకు మళ్ళీ వడ్డీతో సహా చెల్లిస్తాము. అంతేగాని ప్రతీకార చర్యలను, అక్రమ కేసులన్ను చట్టపరంగా ఎదుర్కొంటామని, ప్రజల తరుపున పోరాటం కొనసాగిస్తామని మేయర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ అద్యక్షులు బండారి రవీందర్, కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, బచ్చ రాజు, మద్ది యుగేందర్ రెడ్డి, కౌడే పోచయ్య, కౌడే పోచయ్య, ఎంపల్ల అనంత రెడ్డి, మధు సూధన్ రెడ్డి, దొంతిరి హరిశంకర్ రెడ్డి, నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, బండి సతీష్ గౌడ్, అలువాల దేవేందర్ గౌడ్, రఘువర్ధన్ రెడ్డి, జావీద్ ఖాన్ట్, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.









## ఘనంగా దివంగత నేత వైఎస్ఆర్ జయంతి వేడుకలు

- వైయస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన నేతలు
- నిరుపేదల హృదయాల్లో వైయస్ఆర్ చిరస్థాయిగా నిలుస్తారన్న : వంగ నరసింహారెడ్డి

**జయభేరి, జులై 8:**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి 75 వ జయంతిని మేడ్చల్ జిల్లా తూంకుంట మున్సిపల్ పరిధిలోని దేవరయాంజాల్, శామీర్ పేట్, మూడు చింతలపల్లి లో ఘనంగా నిర్వహించారు . కాగా ఈ వేడుకలకు ఉమ్మడి శామీర్ పేట్ మండల కాంగ్రెస్ నాయకులు హాజరై వైయస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం దేవరయాంజాల్ లోని మండల పరిషత్, ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి శామీర్ పేట్ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు వంగ నరసింహారెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజానీకానికి అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అందించి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన గొప్ప నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. అదేవిధంగా రైతులకు ఉచిత విద్యుత్, రుణమాఫీ, అందించి వారికి సకాలంలో సబ్సిడీ విత్తనాలు అందించారని గుర్తుచేశారు. ఇక మహిళలకు పావుల వడ్డీకి రుణాలు, వృద్ధులకు వితంతులకు అర్హులైన వారందరికీ ప్రతి నెల 200 ల పింఛన్, వికలాంగులకు 500ల పింఛన్, అభయ హస్తం కింద 60 సంవత్సరాల మహిళలకు పింఛన్లు అందించినారన్నారు. అదేవిధంగా జలయజ్ఞం పేరుతో ప్రాజెక్టులు చేపట్టి లక్షలాది ఎకరాలకు రైతాంగానికి సాగునీరు అందించినారనీ ,108 అత్యవసర అంబులెన్స్‌లు ఏర్పాటు చేసి వందలాదిమంది నిరుపేదల ప్రాణాలు కాపాడారన్నారు.104 అంబులెన్స్లు ఏర్పాటు చేసి ప్రతి నెల రాష్ట్రంలోని అన్ని గ్రామాలలో నిరుపేదలకు ఉచితంగా మందులు పంపిణీ చేయించారని గుర్తు చేశారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టి నిరుపేదలు సైతం ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకునే విధంగా వారి ముఖాల్లో వెలుగులు నింపారన్నారు. రాష్ట్రంలో అవసరం ఉన్న చోట ప్రభుత్వ పాఠశాలలు , జూనియర్, డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలలు ఏర్పాటు చేశారన్నారు. నిరుపేద విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని ప్రవేశ పెట్టి ఎంతో మందిని ఆదుకున్నారని కొనియాడారు. అన్ని వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి వారి హృదయాల్లో చెరగని ముద్ర వేసిన ఏకైక వ్యక్తి వైఎస్సార్ అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధ ఆశ్రమంలో జన్మదిన వేడుకలు

- సేవలాల్ బంజారా సంఘం నాయకులు మహేష్ నాయక్



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ పట్టణంలో వృద్ధ ఆశ్రమంలో ఘనంగా పుట్టిన రోజు వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు సేవలాల్ బంజారా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చందు నాయక్ పాల్గొని సేవాలాల్ బంజారా సంఘం నాయకులు మహేష్ నాయక్ శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం నా ఇంట్లో ఉన్న అమ్మ నాన్న తర్వాత వృద్ధ ఆశ్రమంలో మా అమ్మల ఆశీర్వాదం తీసుకోవడానికి ప్రతి సంవత్సరం నా వంతుగా ఉడత భక్తితో వాళ్లతో ముచ్చటించి పండ్లు బ్రెడ్ కావాల్సిన సదుపాయాలు ఇప్పించి కాసేపు సరదాగా వాళ్లతో మాట్లాడి నా పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడం సంధ్య రెడ్డి ఝూన్సీ టి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మల్లేష్ నాయక్ ఆంగోత్ గణేష్ నాయక్ నవీన్ నాయక్ నాగేందర్ నాయక్ సేవాలాల్ బంజారా సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులపై అలసత్వం వద్దు

- దేవరకొండ మునిసిపల్ కార్యలయం లో ప్రజవాణి కార్యక్రమం
- మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి




**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని కమిషనర్ భాస్కర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. దేవరకొండ మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను స్వీకరించడం తో పాటు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజావాణి ఫిర్యాదులపై అలసత్వం వహిస్తేసహించేది లేదన్నారు. ప్రజావాణిలో వివిధ విభాగాలకు చెందిన మొత్తం 26 దరఖాస్తులు వచ్చాయని, ఇందులో ప్రజా పాలనకు సంబంధించినవి 24,రెవెన్యూ విభాగానికి 01, చేయూత పెన్షన్ కు సంబంధించింది 01, దరఖాస్తులు రావడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# ప్రెస్ క్లబ్ (ఎలక్ట్రానిక్ మీడియా) నూతన కమిటీ ఎన్నిక

జయభేరి, దేవరకొండ :

దేవరకొండ ప్రెస్ క్లబ్ ఎలక్ట్రానిక్ మీడియా దేవరకొండ నియోజకవర్గం నూతన కమిటీని ఎలక్ట్రానిక్ మీడియా సభ్యుల సమక్షంలోఎన్నుకున్నారు. ఎన్నికలో 20 మంది ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు పాల్గొనగా అధ్యక్ష స్థానానికి జరిగిన ఎన్నికలో నర్రా భానుచందర్ (మహా న్యూస్), ప్రధాన కార్యదర్శి నల్లగాసు నవీన్ యాదవ్ (ఐ న్యూస్), ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. కోశాధికారి జరిగిన ఎన్నికల్లో సముద్రాల వేణు గుప్తా (టీ న్యూస్) కోశాధికారిగా ఎన్నికయ్యారు. పూర్తిస్థాయి కమిటీని మరో రెండు రోజుల్లో ఎంపిక చేయనున్నట్లు నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు నర్రా భానుచందర్ తెలిపారు. ఈ ఎన్నికకు TUWJ143 దేవరకొండ డివిజన్ అధ్యక్షులు కొమ్మినేని ఆంజనేయులు యాదవ్, టీజెఫ్ జిల్లా నాయకులు నేలంటి ధనంజయ, సీనియర్ జర్నలిస్ట్ నీలా సంజీవ్ కుమార్ ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సభ్యులకు జర్నలిస్టు మిత్రులు శాలువాలతో ఘనంగా సత్కరించినారు.



# శ్రీకృష్ణ ఫార్మా స్యూటికల్స్ లో 9 మంది విద్యార్థులకు ఉద్యోగాలు



జయభేరి, దేవరకొండ :

దేవరకొండ పట్టణంలోని ఎం కె ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశలలో రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో శ్రీకృష్ణ ఫార్మా స్యూటికల్స్ వారు 2262024 ప్లేస్మెంట్ డ్రైవ్ నిర్వహించిన విషయం విధితమే. అప్పటి ప్లేస్మెంట్ డ్రైవ్ కు హాజరైన 48 మంది విద్యార్థులలో 9 మంది శ్రీకృష్ణ ఫార్మలో పనిచేయుటకు ఎంపిక చేయబడినట్లుగా శ్రీ కృష్ణ ఫార్మా కంపెనీ వారు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ప్రాంగణ నియమకాలలో ఎంపికైన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమావత్ రవి అభినందించారు. ఈ ప్రాంగణ నియమకాలను కండక్ట్ చేసిన కళాశాల రసాయన శాస్త్ర అధ్యాపకురాలు డాక్టర్ కె. పృథు , మెంబర్. డాక్టర్ ఎం ప్రభాకర్, ఆఫీస్ స్టాప్ జగతి, వెంకన్న లను ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రత్యేకంగా అభినందించారు. ఇదే విధంగా ఈ నెల 23న కళాశాలలో బిఏ, బీకాం, బీఎస్సీ, పాసైన విద్యార్థుల కొరకు మెగా ప్లేస్మెంట్ డ్రైవ్ నిర్వహించబడుతుందని, తగిన సమాచారం కోసం కళాశాల web site ను సందర్శించాలని తెలిపారు.

# గ్రూప్ లో పాసైన తండ్రి, కొడుకులు

జయభేరి, హైదరాబాద్, జూలై 8:

తెలంగాణ గ్రూప్1 ప్రిలిమ్స్ పరీక్ష ఫలితాలు జులూ 7న విడుదలైన సంగతి తెలిసిందే. ప్రిలిమ్స్‌లో రాష్ట్ర వ్యాప్తంగా 31,382 మంది అభ్యర్థులు మెయిన్స్‌కు అర్హత సాధించారు. అయితే తాజా ఫలితాల్లో ఖమ్మం పట్టణానికి చెందిన తండ్రి, కొడుకులు అర్హత సాధించారు. దాసరి రవికిరణ్ ముచ్చర్ల (53) అనే వ్యక్తి జాస్తిపల్లి ఉన్నత పాఠశాలలో ఇంగ్లిష్ ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్నారు. ఆయన కుమారుడు మైకేల్ ఇమ్మానియేలు (25) దూర్యవిద్యలో డిగ్రీ పూర్తి చేశారు. ఇటీవల తెలంగాణలో నిర్వహించిన గ్రూప్ 1 ప్రిలిమ్స్‌కు మైకెల్‌తోపాటు అతని తండ్రి రవి కిరణ్ కూడా దరఖాస్తు చేసుకున్నారు.53 ఏళ్ల వయస్సున్న రవికిరణ్ కుమారుడికి అవసరమైన సూచనలు ఇవ్వడంతోపాటు.. తానూ పరీక్ష రాశారు. కుమారుడికి ఇన్స్పిరేషన్‌గా ఉండేందుకు ఆయన ఈ పరీక్ష రాశాడు. రిజర్వేషన్, ఇన్ సర్వీసు కోటాలో వయో మినహాయింపు ఉండటంతో ఆయన పరీక్ష రాయగలిగారు. అయితే అనూహ్యంగా ఆదివారం వెలువడిన ప్రిలిమ్స్ ఫలితాల్లో కుమారుడితోపాటు తండ్రి కూడా మెయిన్స్‌కు క్వాలిఫై కావడంతో ఒక్కసారిగా రాష్ట్రం అంతటా వీరి పేర్లు మారుమ్రోగిపోయాయి.

మరోవివాదంలో ఎన్టీయే.. CUET UG 2024 పరీక్షపై ఫిర్యాదుల వెల్లువ

ఇటీవల కామన్ యూనివర్సిటీ ఎంట్రన్స్ టెస్టు CUETUG పరీక్షను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (NTA) నిర్వహించిన సంగతి తెలిసిందే. ఇటీవల ఈ పరీక్షకు సంబంధించిన యూజీ ప్రవేశ పరీక్ష 'కీ' విడుదలైంది. జులై 9 లోగా అభ్యంతరాలు తెలియజేయాలని అభ్యర్థులకు సూచించింది. అయితే పరీక్ష నిర్వహణ పై పలువురు అభ్యర్థులు ఫిర్యాదులు చేస్తున్నారు. దీనిపై స్పందించిన ఎన్టీయే అభ్యర్థులు లేవనెత్తే ఫిర్యాదులు సరైనవని తేలితే వారికి జులై 15 నుంచి 19 మధ్య కాలంలో మళ్లీ పరీక్ష నిర్వహిస్తామని స్పష్టం చేసింది. ఇప్పటికే పలు సాంకేతిక సమస్యలు, పరీక్షా సమయం కోల్పోవడం వంటి ఫిర్యాదులు వచ్చినట్లు సమాచారం. కాగా మే 15వ తేదీ నుంచి 29వ తేదీ వరకు ఈ పరీక్షలు జరిగిన విషయం తెలిసిందే. ఈ పరీక్షలకు దేశవ్యాప్తంగా 13.48 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు.

# ఆడుతూ.. పాడుతూ... లెక్కల పోటీలో పాల్గొంటే నో టెన్షన్

- డ్యాన్స్ చేస్తూ, పాటలు పాడుతూ, పిల్లలు లెక్కలు చేస్తే, పరీక్షలు రాస్తే.. ఆ ఆనందమే వేరు కదా పిల్లలకు
- ఓ వైపు సంగీతాస్వాదన చేస్తూనే మరోవైపు పరీక్ష రాయడం అనేది సాధ్యమేనా అంటే? సాధ్యమే అంటోంది సిప్ అకాడమీ
- ఓ వైపు ఇష్టమైన పాటల్ని పెద్ద శబ్దంతో వింటూనే, పాటలకు హుషారుగా కాళ్లూ, చేతులూ ఆడిస్తూనే, ఏకాగ్రత చెదరనీయకుండా, క్లిష్టమైన గణిత ప్రశ్నలకు విద్యార్థులు సమాధానాలు పూర్తి చేసి ఆహూతులను సంభ్రమాశ్చర్యాలకు గురిచేశారు







జయభేరి, హైదరాబాద్, జూలై 08 :

**ఆడుతు పాడుతు లెక్కలు చేస్తుంటే ఇంకా ఆ ఆనందానికి అవధులు ఏముంటుంది... నవ్వుల ఓనమాలు... అక్షర చేపలు... మాటల మంత్ర దండం... భాషా కల్పవృక్షం ఇలా ఆటలతో పాటలు చెప్పడం చూశాం. ఇప్పుడు ఆట పాటలతో పరీక్షలు రాయిస్తున్నారు. నేర్పించడం... అంటే గంటల తరబడి విద్యార్థులు చేతిలో పుస్తకాలు పెట్టి చదివించడమా? నేర్పించడం... అంటే విద్యార్థులకు అర్థమైనా కాకపోయినా భయపెట్టి కూర్చోబెట్టడమా ? అవేమి కావు. పిల్లల మనసెరిగి పాటలను, పోటీలను, పరీక్షలను కూడా అతలాగా మార్చగల్గితే ?**

అదే జరిగింది ఈ మధ్య మన హైదరాబాద్లో అదేంటో మీరే తెలుసుకోండి. అధిక డెసిబుల్స్ తో కూడిన సంగీతానికి డ్యాన్స్ చేస్తూ, పాటలు పాడుతూ పోటీలో లెక్కలుచేస్తుంటే... ఆశ్చర్యంగా అనిపిస్తుంది కదూ. ఈ మధ్య శంషాబాద్ లో ని క్లాసిక్ కన్వెన్షన్ మూడు ఈ వినోత్న పోటీకి వేదిక అయింది. ఆ పోటీ పేరే ప్రాడజీ 24. దీనిని భారతదేశంలో అతిపెద్ద చిన్నపిల్లలలో నైపుణ్యాలను నేర్పించే సిప్ అకాడమీ నిర్వహించింది. గత ఇరవై ఏళ్లలో పది లక్షల చిన్నారులకు తర్ఫీదు నిచ్చిన ఈ సంస్థ ఏటా ప్రాడజీ 24 అనే పోటీని దేశవ్యాప్తంగా నిర్వహిస్తుంది. అందులో భాగంగా ప్రాడజీ 24 రీజినల్ పోటీని హైదరాబాద్లో నిర్వహించింది. ఆ మా నసిక అంకగణిత పోటీలో 2100, 6 నుండి 12 సంవత్సరాల వయస్సు గల పిల్లలు పాల్గొన్నారు. పిల్లల నేర్చుకుంటున్న కోర్సు లెవల్( స్థాయిలతొమ్మిది ప్లస్ మూడు స్థాయిలు) బట్టి ఆ పోటీ ప్రాడిజీ 24 మూడు దశల్లో నిర్వహించబడింది. పాల్గొనేవారు వివిధ స్థాయిల అభ్యాసాన్ని బట్టి మూడు రౌండ్లు చేయవలసి ఉంది. ఒక రౌండ్ అబాకస్‌తో నిర్వహించారు. , ఇది చాలావరకు ప్రారంభకులకు సంబంధించినది, రెండవ స్థాయి "విజువల్ రౌండ్", ఇక్కడ వారు గాలిలో ఊహించి, దృశ్యమానం ద్వారా మానసిక అంకగణితం చేయాలి. ఇది ఉన్నత స్థాయి విద్యార్థుల కోసం ఉద్దేశించబడింది. మూడవ రౌండ్ ఆసక్తికరంగా ఉంది, దీని కోసం పిల్లలందరూ వేచి ఉన్నారు. అది 'ఏకాగ్రత రౌండ్, మ్యూజిక్ వింటూ ఏకాగ్రత దెబ్బతినకుండా అందరికంటే వేగంగా లెక్కలు చేయగలిగే పరీక్ష.



ఓ వైపు సంగీతాస్వాదన చేస్తూనే మరోవైపు పరీక్ష రాయడం చేశారు. అది సాధ్యమేనా అంటే, సాధ్యమే అంటోంది సిప్ అకాడమీ. ఇదిగో 2000 మంది చిన్నారులు చేస్తున్నారు చూడండి అని నిర్వాహకులు తెలిపారు. ఈ నేపథ్యం లో వస్తున్న పాటలకు హుషారుగా కాళ్లూ, చేతులూ ఆడిస్తూనే, మరోవైపు క్లిష్టమైన గణిత ప్రశ్నలకు విద్యార్థులు సమాధానాలు పూర్తి చేసి ఆహూతులు అభినందనలు అందుకున్నారు. ప్రోడిజీ 24 పోటీలో భాగంగా 'కాన్సన్ ట్రేషన్ రౌండ్' పేరిట 'ఆరో తరగతి నుంచి 12వ తరగతి వరకూ చదివే విద్యార్థులకు గణితంలో ఏకాగ్రత పరీక్ష నిర్వహిం చారు. దీనిలో భాగంగా ఓ వైపు ఇష్టమైన పాటల్ని పెద్ద శబ్దంతో వింటూనే ఏకాగ్రత చెదరనీయకుండా విద్యార్థులు మానసిక గణిత విశ్లేషణ పోటీలో పాల్గొన్నారు మరియు హ్యూమన్ కాల్కులేటర్లమని నిరూపించారు. కాల్కులేటర్ల కంటే వేగంగా లెక్కలు చేయాడం విశేషం.

తెలంగాణ వ్యాప్తంగా 60 కేంద్రాల నుంచి 2100 మంది విద్యార్థులు ఈ ప్రత్యేక పోటీలో పాల్గొన్నారు. ప్రోడజీ అనేది SIP అకాడమీ యొక్క సిగ్నేచర్ ఈవెంట్ యొక్క 21వ ఎడిషన్. పిల్లలు పాడటం, నృత్యం చేయడం మరియు దృశ్యమానంగా మొత్తాలను లెక్కించడం. ఆనందించటం జరిగింది. హాల్ లో మొత్తం 4 వేల మంది అనగా రెండు వేల మంది పిల్లలు, 300 మందికి పైగా ఇన్విజిలేటర్లు, ఉపాధ్యాయులు, వాలంటీర్లు మరియు తల్లిదండ్రులతో నిండి ఉంది. ఆ పరీక్షా కేంద్రం / పోటీ ఒక్కసారిగా సంగీత ఖచేరీగా మారింది. గమనించదగ్గ విషయం ఏమిటంటే విద్యార్థుల దృష్టి మరల్చలేదు. పాడటం మరియు నృత్యం చేస్తున్నప్పటికీ, ఏకాగ్రతను కోల్పోకుండా ఆ చిన్నారులు వారి పని వారుచేసుకుపోయారు.

మా అబాకస్ శిక్షణా కార్యక్రమంలో, పిల్లలు అనేక ఇతర విషయాలతోపాటు ఏకాగ్రతను పెంపొందించుకుంటారని, ఏ వాతావరణంలోనైనా దృష్టి కేంద్రీకరించగలరని నిరూపించడానికి దీనిని నిర్వహించడం జరిగిందని SIP అకాడమీ యొక్క సీనియర్ ప్రతినిధి సీబీఐ శేఖర్, డైరెక్టర్ తెలిపారు.

SIP అకాడమీ భారతదేశపు అతిపెద్ద నైపుణ్యాభివృద్ధి సంస్థ, SIP అకాడమీ, 23 రాష్ట్రాలు మరియు భారతదేశంలో 900 కేంద్రాలలో శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తుంది. గత 21 సంవత్సరాలలో 10 లక్షల మంది పిల్లలకు శిక్షణనిచ్చింది. ఇది ప్రపంచవ్యాప్తంగా 12 దేశాలలో ప్రపంచ దేశాల్లో తమ కార్యకలాపాలను నిర్వహిస్తుంది.

ముఖ్య అతిథిగా విచ్చేసిన నివేదిత తోట విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. "ఇక్కడ పిల్లలు మానవ కంప్యూటర్ల లాగా లెక్కలు చేస్తున్న విధానాన్ని నేను గమనించాను." అని అన్నారు. మీరే భవిష్యత్తు. సంఖ్యలు(నంబర్లు) లేని ప్రపంచం లేదు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(కృత్రిమ మేధా), మెషిన్ లెర్నింగ్ లేదా క్వాంటం కంప్యూటింగ్ ఏదైనా ఆధునిక సానెక్తికతను తీసుకోండి, అన్నీ గణితం తో ముడిపడి ఉంటాయి. గణితాన్ని అన్ని శాస్త్రాల రాణిగా పరిగణిస్తారు. నేడు మ్యాథ్స్‌లో టెక్నాలజీ, టెక్నాలజీలో మ్యాథ్స్ ఉన్నాయి. మీరంతా మ్యాథ్స్‌తో స్ట్రాంగ్‌గా స్టార్ట్ చేస్తున్నారు. ఇది ప్రపంచాన్ని ఎదుర్కోవడానికి మీకు చాలా ఆత్మవిశ్వాసాన్ని ఇస్తుంది. మీరందరూ గణితాన్ని ఆస్వాదిస్తున్నట్లున్నారు. మీరు పోటీలో పాల్గొనడం చాలా సరదాగా అనిపించింది. మీరు ఒత్తిడి లేని పోటీలో సరదాగా పాల్గొని మీ సత్తా చూపించారు. మన నూతన విద్యా విధానం కూడా అదే సూచిస్తోంది. మీరే మా భవిష్యత్తు అన్నారు.

# డిండిలో భ్రష్టు పట్టిన విద్యా వ్యవస్థ

- ప్రజావాణి కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ జె. శ్రీనివాస్ కి ఏఐఎస్ఎఫ్ పిర్యాదు
- తక్షణ చర్యలు చేపట్టి విద్యార్థులకు న్యాయం చేయాలి.



జయభేరి, డిండి :

విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న డిండి మోడల్ స్కూల్ ఇంచార్జ్ ప్రిన్సిపాల్ పై,డిండి సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పై,గురుకుల పాఠశాలల సమస్యలు పట్టించుకోని ఆర్ సి ఓ పై వెంటనే చర్యలు తీస్కోని,విద్యార్థులకు న్యాయం చేయాలనీ, నాణ్యమైన బియ్యన్ని సరఫరా చేయాలనీ సోమవారం నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రజావాణి కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ జె. శ్రీనివాస్ కి ఏఐఎస్ఎఫ్ పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వలమల్ల ఆంజనేయులు, ముదిగొండ మురళీకృష్ణ మాట్లాడుతూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న మోడల్ స్కూల్ ఇంచార్జ్ ప్రిన్సిపల్ ని వెంటనే సస్పెండ్ చేయాలనిఅన్నారు. విద్యార్థులతో మరియు సిబ్బందితో నిత్యం అసభ్య పదజాలతో దూషిస్తూ అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నాడని, కళాశాలలో గ్రూపులను ప్రోత్సహిస్తూ విద్యార్థుల విద్యకు ఆటంకం కలిగిస్తూ, ఇంటర్మీడియట్ పరీక్షల్లో 100 మంది విద్యార్థులు ఫెయిల్ కావడానికి ప్రధాన కారణం ప్రిన్సిపాల్ అని అన్నారు. ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేస్తూ, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కళాశాలలో ప్రత్యేకంగా కొన్ని ఫీజులు పెట్టి వసూలు చేస్తూ, విద్యార్థులను దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. అవినీతి అక్రమలపై ప్రశ్నించిన విద్యార్థులను,సిబ్బందిపై దాడులకు సైతం పాల్పడుతున్న ప్రిన్సిపాల్ ను విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేసారు. పాఠశాల నిధులపై, విద్యార్థుల ఫలితాలపై సమగ్ర విచారణ చేయించి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు.విద్యార్థుల సమస్యలు పట్టించుకోని డిండి సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పై పాఠశాల పరిసరాలను, విద్యార్థులు ఉన్నటువంటి గదులను పరిశుభ్రంగా ఉంచకపోవడం వలన గత వారం 10 రోజుల నుండి దాదాపు 16 మంది విద్యార్థులను ఎలుకలు కలవడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. పరిసరాల అపరిశుభ్రత వలన విద్యార్థులు నిత్యం అనారోగ్యానికి గురై తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నరు. హాస్టల్లో ఉంటున్న విద్యార్థులకు కూడా భద్రత కొరబడిందని గత వారం రోజుల నుంచి ఉడికి,ఉడకని ముద్దలాంటి అన్నం పెడుతున్నారని అన్నం తినలేక విద్యార్థులు పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. తిన్న విద్యార్థులు అనారోగ్యానికి గురవుతూన్నారని వీటిపై ప్రిన్సిపాల్ గారిని వివరణ అడగగా నిర్లక్ష్యంగా పొంతన లేని సమాధానాలు చెప్తావున్నారని అన్నారు. ప్రిన్సిపాల్ నిర్లక్ష్యం వలెనే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఈ ఘటనపై ఆందోళన చెందుతున్నారని వెంటనే పై ఈ ఘటనపై విచారణ చేసి ఈ ఘటనకు బాధ్యులైన ప్రిన్సిపల్ మరియు సిబ్బందిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి గాదేపాక సూర్యతేజ, జిల్లా కౌన్సిల్ సభ్యులు షేక్ శంశోద్దీన్, అన్నేపాక అనిల్, బొల్లెద్దు శ్రీరామ్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.




# ఒక్కో ఆటగానికి రూ.5 కోట్లు

హెడ్‌కోచ్‌కూ భారీ నజరానా పంపకాలు సిద్ధం చేసిన బీసీసీఐ!

**ఢిల్లీ:**

ఇటీవలే టీ20 ప్రపంచకప్ గెలిచిన భారత జట్టుకు ప్రకటించిన రూ.125 కోట్ల నగదు బహుమానానికి సంబంధించిన పంపకాల ప్రక్రియను బీసీసీఐ సిద్ధం చేసింది. ఆటగాళ్లు, కోచింగ్, సహాయక సిబ్బంది, రిజర్వ్ ఆటగాళ్లతో కలుపుకుని అమెరికా, వెస్టిండీస్‌కు వెళ్లిన 42 మందికీ వీటిని పంచనుంది. రూ.125 కోట్లను వరల్డ్ కప్ జట్టులో సభ్యులుగా ఉన్న 15 మంది ఆటగాళ్లకు తలా ఒక్కరికి రూ.5 కోట్లు అందించనుంది. టోర్నీలో ఒక్క మ్యాచ్ కూడా ఆడని చాహల్, జైస్వాల్‌కు కూడా ఇంతే క్యాష్‌ప్రైజ్ దక్కనుంది. హెడ్‌కోచ్ రాహుల్ ద్రవిడ్‌తో పాటు బ్యాటింగ్ కోచ్ విక్రమ్ రాథోడ్, ఫీల్డింగ్ కోచ్ దిలీప్, బౌలింగ్ కోచ్ పరాస్ మంబ్రేకు ఒక్కొక్కరికి రూ. 2.55 కోట్లు దక్కనున్నాయి. అజిత్ అగార్కర్ సారథ్యంలో సెలక్షన్ కమిటీలో ఉన్న సభ్యులు తలా కోటి రూపాయలు అందుకోనున్నారు.

ఫిజియోథెరపిస్టులు కమలేష్ జైన్, యోగేశ్ పర్మర్, తులసి రామ్, త్రోడౌన్ స్పెషలిస్టులు అయిన రాఘవేంద్ర, నువాన్, దయానంద్, మసాజర్లు రాజీవ్ కుమార్, అరుణ్ కనాడె, స్ట్రెంథ్ అండ్ కండీషనింగ్ కోచ్ సోహమ్ దేశాయ్‌కు తలా రూ. 2 కోట్లు అందనుంది. రిజర్వ్ ఆటగాళ్లుగా ఉన్న గిల్, రింకూసింగ్, ఖలీల్‌కూ కోటి రూపాయలు ముట్టనున్నవి. వీళ్లే గాక జట్టుతో పాటే ఉన్న వీడియో అనలిస్టు, బీసీసీఐ సహాయక సిబ్బంది, లాజిస్టిక్స్ మేనేజర్‌కూ నగదు బహుమానం అందనున్నట్టు బోర్డు వర్గాల సమాచారం.



# స్కూలు నుంచి వచ్చాక పిల్లల్ని తల్లిదండ్రులు అడగాల్సిన ప్రశ్నలు

స్కూలు నుంచి మీ పిల్లలు ఇంటికి వచ్చాక వారిని మీరు ప్రశ్నించాల్సిన విషయాలు కొన్ని ఉన్నాయి. మీ పిల్లల క్షేమ సమాచారం కోసం మీరు వచ్చిన ఈ ప్రశ్నలు మీరు అడగాల్సిందే.

పిల్లల్ని స్కూలుకి పంపిన తరువాత వారు వచ్చే వరకు తల్లిదండ్రులు ఆందోళనగా వారి కోసం వెయిట్ చేస్తున్నారు. వారు పాఠశాలలో ఎలా ఉంటున్నారో, తింటున్నారో లేదో అన్న ఆలోచనలు మీలో వస్తాయి. మీ పిల్లలకు స్కూలు నచ్చిందో లేదో, అతను స్కూల్లో ఎలా ఫీలవుతున్నాడో తెలుసుకునేందుకు మీరు ప్రతిరోజూ మీ పిల్లలతో మాట్లాడాలి. పిల్లలు పాఠశాల నుండి ఇంటికి తిరిగి వచ్చిన వెంటనే, తల్లిదండ్రులు వారితో కొన్ని విషయాలు చర్చించాలి.

తల్లిదండ్రులు తమ పిల్లల క్షేమాన్ని, వారి శ్రేయస్సును కోరకునే వారైతే స్కూలు నుంచి పిల్లలు వచ్చాక కచ్చితంగా వారితో కొన్ని విషయాలు మాట్లాడాలి. మంచి పెంపకంలో ఇది కూడా భాగమే. మీ బిడ్డను ప్రశ్నలు అడిగాక వారు చెప్పిన సమాధానాల నుంచే వారు స్కూల్లో ఎలా ఉంటున్నారో అర్థం చేసుకోవచ్చు.

**ఆహారానికి సంబంధించి**

ముందుగా పిల్లవాడు పాఠశాల నుండి ఇంటికి తిరిగి వచ్చాక వారి యూనిఫారం మారుస్తూ మాటలు కలపండి. ఈరోజు పెట్టిన ఫుడ్ నచ్చిందా అని అడగండి. అలాగే వారికి ఏం తినాలనిపిస్తుందో అడగండి.

ఈ రోజు పాఠశాలలో తోటి పిల్లలు ఫుడ్ ఏం తీసుకువచ్చారో తెలుసుకోండి. ఇలా చేయడం వల్ల మీ పిల్లలకు ఏం నచ్చుతాయో తెలుసుకోవడంతో పాటూ, తోటి పిల్లలు ఎలాంటి ఆహారాన్ని తెచ్చుకుంటున్నారో మీరు తెలుసుకోవచ్చు. దీని వల్ల మీరు పిల్లలకు ఎలాంటి ఆహారాన్ని పెట్టాలో కూడా అర్థమవుతుంది.

మీ పిల్లల స్నేహితుల గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. మీ పిల్లవాడు ఎటువంటి పిల్లలతో ఉంటున్నారో మీరు తెలుసుకోగలుగుతారు. మీ పిల్లలు స్నేహితులు ఎలా మాట్లాడుతారు? వారు ఎక్కడ ఎక్కడ నివసిస్తున్నారు? వారి తల్లిదండ్రులు ఏమి చేస్తున్నారో తెలుసుకోవడం చాలా ముఖ్యం. మీ పిల్లవాడు పాఠశాలలో ఎలాంటి పిల్లలతో సమయం గడుపుతున్నారో తెలుసుకోవడానికి ఈ ప్రశ్నలు మీకు అవకాశం ఇస్తాయి.

**మంచి క్షణం గురించి అడగండి**

పిల్లవాడు ఇంటికి తిరిగి వచ్చిన వెంటనే వారు పాఠశాలలో తను అందుకున్న కాంప్లిమెంట్ గురించి తల్లిదండ్రులతో మాట్లాడటానికి ఇష్టపడతారు. కాబట్టి అతను చెప్పేది మీరు వినండి. అతని మాట వినడానికి బదులుగా, మొదట బట్టలు మార్చడం, ఆహారం పెట్టడం వంటి విషయాలలో నిమగ్నం కాకండి. దీని వల్ల తల్లిదండ్రులు తన గురంచి ఏమీ పట్టించుకోవడం లేదని అతను భావించే అవకాశం ఉంది. ఇలా పదేపదే చేయడం వల్ల పిల్లవాడు క్రమంగా మీతో విషయాలు పంచుకోవడం మానేస్తాడు. కాబట్టి పిల్లవాడు ఇంటికి తిరిగి వచ్చిన వెంటనే, మొదట పాఠశాలలో తనకు ఎదురైన మంచి అనుభవం గురించి చెబుతున్నప్పుడు ఓపికగా విని ప్రశంసించాలి.

**హోంవర్క్ సంబంధిత ప్రశ్నలు**

పిల్లవాడు పాఠశాల నుండి వచ్చిన వెంటనే, ఆరోజు ఇచ్చిన హోంవర్క్ గురించి అతడిని అడగండి. తద్వారా మీరు పిల్లల హోంవర్క్ ను సకాలంలో పూర్తి చేయవచ్చు.

**పిల్లవాడిని కౌగిలించుకోండి**

పిల్లవాడు పాఠశాల నుండి ఇంటికి రాగానే, మొదట అతన్ని ప్రేమతో కౌగిలించుకోండి. ఇలా చేయడం వల్ల బిడ్డకు మంచి అనుభూతి కలగడమే కాకుండా హ్యాపీగా ఫీలవుతారు. తన తల్లిదండ్రులు తనను ఎంతగానో ప్రేమిస్తారనే నమ్మకంతో ఉంటాడు.



# తన లుక్ తో అందరి మనసులు దోచేశారామె


అంబానీ గ్రహశాంతి పూజలో అందరి కళ్లు రాధిక మర్చంట్ అక్క మీదే.. గ్రహశాంతి పూజలో రాధిక మర్చంట్ తెలుపు రంగు చీరలో సాంప్రదాయంగా కనిపించింది. కానీ తన అక్క అంజలి మర్చంట్ అందరి దృష్టిని ఆకర్షించింది. ఆ లుక్ వివరాలన్నీ చూసేయండి.

అంగరంగమైన వివాహం జరగడానికి సమయం దగ్గర పడుతోంది. జులై 12 వ తేదీన అనంత్ అంబానీ, రాధిక మర్చంట్ వివాహం జరగనుంది. పెళ్లికి సంబంధించిన వేడుకలు ఇప్పటికే మొదలైపోయాయి. అదరిపోయే సంగీత్ వేడుక తర్వాత ముంబయిలోని ఇంట్లో గ్రహశాంతి పూజను జరిపించారు. దీనికి సంబంధించిన చాలా ఫొటోలు ఇంటర్నెట్ లో వచ్చేశాయి. రాధిక సాంప్రదాయ దుస్తుల్లో ప్రత్యేకంగా కనిపించారు. కానీ అందరి దృష్టి మాత్రం రాధిక మర్చంట్ అక్క అంజలి మర్చంట్ మీద పడింది. తన లుక్ తో అందరి మనసులు దోచేశారామె.

రాధిక తెలుపు రంగు చీరలో మెరిసిపోయారు. బంగారు రంగు బార్డర్ చీరతో హుందాగా కనిపించారు. దానికి జతగా గులాబీ రంగు బ్లవుజు వేసుకున్నారు. ముందు వైపు పల్లుతో చీర కట్టుకున్నారు. డైమండ్ నగలు, నుదుటన పాపిట బిల్ల, ముక్కు ముడక, చెవి కమ్మలు, అందమైన నెక్‌లేస్ తో మెరిసిపోయారు. ఐ ల్యాషెస్ కి మస్కారా, బుగ్గల మీద బ్లష్, న్యూడ్ లిప్ స్టిక్ రంగు తో మేకప్ వేసుకున్నారు. మధ్య పాపిట తీసి వెంట్రుకలు వదిలేసి హెయిర్ స్టైల్ పూర్తిచేశారు.


రాధిక మర్చంట్ అక్క అంజలి మర్చంట్ పటోలా చీరతో మరింత అందంగా కనిపించారు. గుజరాతీ స్టైల్ లో పటోలా చీర కట్టుకున్న ఆమెను అందరూ పొగడ్తలతో ముంచేస్తున్నారు సోషల్ మీడియాలో. ఆమె మెరూన్ రంగు చీర కట్టుకున్నారు. దానికి సీక్వెన్లున్న అంచు ఉంది. చక్కని చీరకట్టుకు జతగా, వర్క్ ఉన్న బ్లవుజుతో ప్రత్యేకంగా కనిపించారు.

తన లుక్ చూస్తే నగల మీద తనకున్న ఇష్టం తెలుస్తోంది. మెడలో తెలుపు రంగు చోకర్, పొడవాటి గుత్త పూసల నెక్‌లెస్ సెట్, చెవులకు పొడవాటి కమ్మలు, నుదుటిన వెడల్పాటి పాపిడ బిల్ల పెట్టుకున్న ఆమె రాణి లాగా కనిపించారు. మేకప్ కోసం న్యూడ్ ఐషాడో, వింగ్డ్ ఐ లైనర్, దిద్దిన కనుబొమ్మలు, బుగ్గల మీద బ్లష్, మెరుపు కోసం హైలైటర్, పెదాలకు గ్లాసీ పింక్ లిప్‌స్టిక్ తో లుక్ పూర్తి చేశారు. జుట్టును సిగలాగా కట్టుకున్నారు.






# దురంధర్‌లో సంజయ్‌దత్



'కేజీఎఫ్2' చిత్రంలో అధీరా పాత్రలో అద్భుతమైన విలనీ పండించి ఆకట్టుకున్నారు సీనియర్ నటుడు సంజయ్‌దత్. త్వరలో విడుదలకు సిద్ధమవుతున్న 'డబుల్ ఇస్మార్ట్'లో సైతం ఆయన ప్రతినాయకుడి పాత్రలో కనిపించనున్నారు. తాజాగా సంజయ్‌దత్ భారీ పాన్ ఇండియా చిత్రంలో భాగం కాబోతున్నారు. 'యురి ది సర్జికల్ స్ట్రైక్' ఫేమ్ ఆదిత్యదర్ దర్శకత్వంలో 'దురంధర్' పేరుతో మల్టీస్టారర్ చిత్రం తెరకెక్కనుంది. ఇందులో రణ్‌వీర్‌సింగ్, ఆర్.మాధవన్, అర్జున్ రాంపాల్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. స్పై థ్రిల్లర్ కథాంశమిదని సమాచారం. విదేశాల్లో చేపట్టిన ఆపరేషన్‌ను ఇండియన్ గూఢచారులు ఎలా విజయవంతం చేశారన్నదే చిత్ర ఇతివృత్తమని సమాచారం. ఈ చిత్రంలో సంజయ్‌దత్ భాగం కాబోతున్నారు. ఇందులో ఆయన క్యారెక్టర్ నెగెటివ్ షేడ్స్‌తో సాగుతుందని సమాచారం. ప్రస్తుతం ఈ చిత్రం ప్రీప్రొడక్షన్స్ కార్యక్రమాలను జరుపుకుంటున్నది.

# రాధిక 3.0గా ప్రియాంక?

టాలీవుడ్‌లో తెలుగమ్మాయిలు సక్సెస్ సాధించడం చాలా అరుదు. కానీ ప్రియాంక జవాల్కర్ తొలి సినిమా 'టాక్సీవాలా'తోనే హిట్ కొట్టేసి, లక్కీ హీరోయిన్ అనిపించుకుంది. చూడ్డానికి నార్త్ అమ్మాయిలా ఉండటం కూడా ప్రియాంకకు కలిసొచ్చిందని చెప్పాలి. రెండో సినిమా 'ఎస్ఆర్ కళ్యాణమండపం'తో ద్వితీయ విఘ్నాన్ని కూడా దాటేసింది. హిట్టయిన రెండూ చిన్న సినిమాలే కావడంతో ప్రియాంకకు అవకాశాలు పెద్దగా రాలేదు. అయితే.. అందుతున్న సమాచారం ప్రకారం ఈ అందాలభామ బంపర్ఆఫర్ కొట్టేసిందని తెలుస్తున్నది. 'టిల్లు స్కేర్'లో క్షణకాలం మెరిసిన ప్రియాంక, 'టిల్లు క్యూబ్'లో రాధిక 3.0గా కనిపించనుందని ఇన్‌సైడ్ టాక్. 'డీజే టిల్లు'లో రాధికగా నేహాశెట్టి నటించింది. ప్రస్తుతం అందరూ ఆమె పేరును మర్చిపోయి, రాధిక అనే పిలుస్తున్నారు. 'టిల్లు స్కేర్'లో కథానాయిక లిల్లీగా అనుపమాపరమేశ్వరన్ నటించినా, ఆమెను అందరూ రాధిక 2.0 అనే పిలుస్తున్నారు. ఇప్పుడు 'టిల్లూ క్యూబ్'లో ప్రియాంక జవాల్కర్ నటించనున్నట్టు వార్తలు బలంగానే వినిపిస్తున్నాయి. ఇదే నిజమైతే ఈ ముద్దుగుమ్మ కూడా రాధిక 3.0గా మారిపోవడం ఖాయం. ప్రస్తుతం సిద్ధు జొన్నలగడ్డ వేరే సినిమా పనిలో బిజీగా ఉన్నారు. ఆ సినిమా తర్వాత 'టిల్లూ క్యూబ్' ఉంటుందని తెలుస్తున్నది.





# ప్రేమకు నిర్వచనం ఉషాపరిణయం

స్వయంవరం, నువ్వేకావాలి, నువ్వునాకునచ్చావ్, మన్మథుడు, మల్లీశ్వరి.. ఈ లైనప్ చాలా దర్శకుడిగా కె.విజయభాస్కర్ ఏంటో చెప్పడానికి. మనసుల్ని బరువెక్కించే ప్రేమకథల్ని తెరకెక్కించడంలో సిద్ధహస్తుడు కె.విజయభాస్కర్. ఆయన నుంచి వస్తున్న మరో క్యూట్ లవ్‌స్టోరీ 'ఉషాపరిణయం'. విజయభాస్కర్ తనయుడు శ్రీకమల్, తెలుగమ్మాయి తాన్వి ఆకాంక్ష ఈ చిత్రం ద్వారా హీరోహీరోయిన్లుగా పరిచయం అవుతున్నారు. కె.విజయభాస్కర్ స్వీయ దర్శకత్వంలో నిర్మిస్తున్న ఈ చిత్రం ఆగస్ట్ 2న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. భావోద్వేగాలతో కూడిన సరికొత్త ప్రేమకథ ఇదని, సినీప్రేమికులకు ఈ సినిమా విందుభోజనంలా ఉంటుందని, ప్రేమకు తానిస్తున్నే నిర్వచనమే ఈ సినిమా అని దర్శక,నిర్మాత కె.విజయభాస్కర్ తెలిపారు. సూర్య, రవి, శివతేజ, అలీ, వెన్నెలకిశోర్, శివాజీరాజా, ఆమని, సుధ, ఆనంద్, చక్రపాణి, రజిత, బాలకృష్ణ, తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: సతీశ్ ముత్యాల, సంగీతం: ఆర్.ఆర్.ధ్రువన్.



# యాక్షన్ ఘట్టాల్లో మట్కా

వరుణ్‌తేజ్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'మట్కా'. కరుణకుమార్ దర్శకుడు. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన యథార్థ ఘటనల ఆధారంగా పీరియాడిక్ మూవీగా తెరకెక్కిస్తున్నారు. మీనాక్షి చౌదరి కథానాయిక. ప్రస్తుతం హైదరాబాద్‌లో చిత్రీకరణ జరుగుతున్నది. విజయ్ మాస్టర్ నేతృత్వంలో భారీ యాక్షన్ సీక్వెన్స్‌ను తెరకెక్కిస్తున్నారు. ఈ పోరాట ఘట్టాల్లో హీరో వరుణ్‌తేజ్ రిస్కీ స్టంట్స్ పర్‌ఫార్మ్ చేస్తున్నాడని, ఈ ఫైట్ సీక్వెన్స్ సినిమాలో హైలైట్‌గా నిలుస్తుందని చిత్ర బృందం పేర్కొంది. మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా భారీ వ్యయంతో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నామని, యథార్థ ఘటనల ఆధారంగా రూపొందుతున్న ఈ చిత్రం ప్రతి ఒక్కరికి నచ్చుతుందని దర్శకుడు తెలిపారు. ఈ చిత్రానికి సంగీతం: జీవీ ప్రకాష్‌కుమార్, నిర్మాతలు: డాక్టర్ విజయేందర్ రెడ్డి, రజనీ తాళ్లూరి, కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వం: కరుణ కుమార్.

# స్పిరిట్ కోసం హాలీవుడ్ విలన్?

ప్రభాస్ 'కల్కి 2898ఏడీ' స్పీడ్ మామూలుగా లేదు. ఇప్పటికే వెయ్యికోట్ల మార్క్‌కు చేరవగా వచ్చేసింది. మరి ఈ వేగానికి బ్రేక్ ఎక్కడ పడుతుందో ఇప్పుడైతే ఎవరికీ క్లారిటీ లేదు. ఈ ప్రయాణంలో ఎన్ని రికార్డులు బద్దలవుతాయో కూడా చెప్పలేం. ఇప్పటికే పాన్ ఇండియా సూపర్‌స్టార్‌గా ఎదిగిన ప్రభాస్, 'కల్కి 2898ఏడీ' దెబ్బకి పాన్‌వరల్డ్ సూపర్‌స్టార్‌గా మారారని పలువురు అభిప్రాయపడుతున్నారు. అందుకేనేమో దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా తన 'స్పిరిట్' సినిమాను పాన్ వరల్డ్ స్థాయిలో తెరకెక్కించేందుకు సన్నాహాలు మొదలుపెట్టారు. ఈ సినిమా బడ్జెట్ మూడొందల కోట్ల పైనే అని తెలుస్తున్నది. టి.సిరీస్, భద్రకాళి ప్రొడక్షన్స్ కలిసి నిర్మించనున్న ఈ పాన్ వరల్డ్ సినిమాలో విలన్‌గా హాలీవుడ్ స్టార్ విలన్ లీ డాంగ్ సిక్‌ని తీసుకునేదుకు నిర్ణయించారట. అప్పుడే ఆయనతో సంప్రదింపులు కూడా మొదలయ్యాయని సమాచారం. ట్రైన్ టూ బూసాన్, మార్వెల్ సిరీస్ ఎటర్నల్ సినిమాల ద్వారా ఈ సౌత్ కొరియన్ యాక్టర్ ప్రపంచవ్యాప్త గుర్తింపు తెచ్చుకున్నారు. ఈ సినిమా కథ ఇంటర్నేషనల్ స్థాయిలో ఉంటుందట. అందుకే హాలీవుడ్ నటులపై దృష్టిసారించారు సందీప్‌రెడ్డి వంగా. ఇందులో ప్రభాస్ రెండు భిన్న కోణాల్లో కనిపిస్తారట. అందులో ఒకటి రఫ్ అండ్ రగ్గడ్‌గా ఉంటే.. రెండోది స్టైలిష్‌గా ఉంటుందట. ఇందులో ప్రభాస్ పవర్‌ఫుల్ పోలీస్‌ఆఫీసర్‌గా కనిపిస్తారని గతంలో సందీప్‌రెడ్డి చెప్పారు. మరి ఈ రెండు గెటప్పుల్లో పోలీస్ గెటప్ దేనిదో తెలియాల్సివుంది. ఇందులో ప్రభాస్‌ది డ్యూయెల్ రోలా? లేక ఒకే పాత్రలో రెండు పార్శ్యాలుంటాయా? అనే విషయంలో కూడా క్లారిటీ రావాల్సివుంది. ప్రస్తుతం స్క్రిప్ట్ వర్క్ జరుపుకుంటున్న ఈ సినిమా ఈ ఏడాది చివర్లో సెట్స్‌కి వెళ్లే అవకాశం ఉంది.



Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com